TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : పోలగోని రాజేష్

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 89 | పేజీలు : 8 | మంగళవారం 3 సెప్టెంబర్ 2024 | వెల : 4/-

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్

9949360937,9100900931


# మీ కష్టాలను గట్టెక్కించే బాధ్యత మాదే



- ఖమ్మం వరద ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో రేవంత్ పర్యటన
- ఆస్తి, ప్రాణ నష్టానికి ఆర్థిక సాయం ప్రకటన
- ఇళ్లు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు నిర్మాణం
- రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి

సూర్యాపేట/ఖమ్మం

ఇది చాలా బాధాకరమైన సందర్భం... భారీ వర్షం... వరద మీ జీవితల్లో విషాదాన్ని తెచ్చిపెట్టింది అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితుల కుటుంబాలకు అందుబాటులో ఉండి కష్టాలను గట్టెక్కించే బాధ్యత తమదేనన్నారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులతో కలిసి సీఎం ఈరోజు పర్యటించారు. అనంతరం ఆయన ప్రాణ, ఆర్థిక నష్టానికి ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. పాడి పశువులు, గొర్రెలు, మేకలు నష్టపోయిన వారికి ఆర్థిక సాయం ఇస్తామన్నారు. వరదల్లో ధృవపత్రాలు పోగొట్టుకున్న వారికి మళ్లీ ఒరిజినల్స్ ఇస్తామని - మిగతా3లో



## నేడు 11 జిల్లాల్లో భారీ వర్షాలు..

# అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన సీఎస్

- రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయి
- ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- ఇప్పటికు గత నాలుగైదు రోజులుగా వానలుపడుతున్నాయి
- రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉంది

హైదరాబాద్

రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయన్నారు. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ - మిగతా3లో

## వర్షాలకు ప్రాణాలు కోల్పోయిన

# కుటుంబాలను ఆదుకుంటాం



- అధికారులు సెలవులు రద్దు చేసుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి
- వర్షాలపై ప్రజలనువి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి
- అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దు
- మంత్రి శ్రీధర్ బాబు

## హైదరాబాద్ విమోచన దినోత్సవానికి

# ముఖ్య అతిథిగా అమిత్ షా

- ఈ నెల 17న హైదరాబాద్ విమోచన దినోత్సవం
- అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- పరేడ్ గ్రౌండ్స్ లో విమోచన దినోత్సవం నిర్వహణ



## చంద్రబాబు ప్రభుత్వం రెస్క్యూ ఆపరేషన్ చేపడుతోంది...

## రేవంత్ ప్రభుత్వం చేసింది జీరో



- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపాటు
- ఏపీ సర్కారు 6 హెలికాప్టర్లు, 150 రెస్క్యూ బోట్లతో సహాయ చర్యలు చేపడుతోందన్న కేటీఆర్
- తెలంగాణలో ఎన్ని హెలికాప్టర్లు, ఎన్ని బోట్లతో ఎంతమంది ప్రాణాలు కాపాడారో? అని ఎద్దేవా

హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం చర్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. అదే సమయంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పొరుగున ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం 6 హెలికాప్టర్లు, 150 రెస్క్యూ బోట్లతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతోందని, కానీ ఇక్కడ తెలంగాణ సీఎం ఎన్ని హెలికాప్టర్లు, ఎన్ని బోట్లతో ఎంతమంది ప్రాణాలు కాపాడారో? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఇక్కడి ప్రభుత్వం - మిగతా3లో

## జాతీయ విపత్తుగా

# ప్రకటించండి

## ఆదుకోవాలని రేవంత్ వినతి

- ఊహించిన దానికన్నా ఎక్కువ వర్షాలు వచ్చాయి
- గతంలో అయిదేళ్లకో, పదేళ్లకో ఇలా వచ్చేవి
- పాణ, పంట నష్టాలతో పాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లినందున స్వయంగా పరిశీలనకు రావాలని ప్రధానమంత్రిని కోరుతూ లేఖ రాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశం
- వాతావరణ పరిస్థితులపై ప్రతి మూడు గంటలకో బులెటిన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి సూచన



ఖమ్మం

భారీ వర్షాలతో పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం.. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినందున జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణ, పంట నష్టాలతో పాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లినందున స్వయంగా పరిశీలనకు రావాలని ప్రధానమంత్రిని కోరుతూ లేఖ రాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఉదయం సమీక్ష నిర్వహించారు. అతి తక్కువ సమయంలో ఇంత భారీ వర్షాలు కురవడానికి కారణాలు, - మిగతా3లో



## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- బుల్డోజర్ న్యాయాన్ని అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు
- ఒక వ్యక్తి ఏదైనా కేసులో నిందితుడిగా ఉన్నంత మాత్రాన ఆ కారణం చూపించి కూల్చివేతలను ఎలా చేపడతారు
- ఒకవేళ ఆ వ్యక్తి దోషిగా తెలినప్పటికీ చట్టం సూచించిన విధానాన్ని అనుసరించకుండా అతని ఆస్తిని కూల్చివేయకూడదు

# మున్నేరు, బుడమేరు ఉగ్రరూపం

తెలంగాణలో వర్ష బీభత్సం: ఉప్పొంగిన మున్నేరు, రైళ్లు రద్దు

**విజయవాడ/హైదరాబాద్**

తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు జనజీవనానికి ఆటంకంగా మారాయి. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో వానలతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఏర్లు, నదులకు భారీగా వరద నీరు చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. బుడమేరు వరద ఉధృతితో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. భారీ వర్షాలు, వరదలకు విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు రద్దు కాగా, కొన్నింటిని దారి మళ్లించారు. కొండపల్లి, రాయనపాడులో రైలుపట్టాలపై వరదతో, ట్రాక్‌పైనే రైళ్లు నిలిచి పోయాయి. బస్సుల్లో ప్రయాణికులను అధికారులు తరలించారు. భారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులను పరామర్శించేందుకు విజయవాడ సింగ్ నగర్‌లో ఆయన పర్యటించారు. బుడమేరు ఉప్పొంగి ప్రవహించడంతో సింగ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. విజయవాడలో ఇంత పెద్ద విపత్తును తాను ఎన్నడూ చూడలేదని చంద్రబాబు అన్నారు. వరద పరిస్థితిపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



**తెలంగాణలో వర్ష బీభత్సం:**
**ఉప్పొంగిన మున్నేరు, రైళ్లు రద్దు**

తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జనజీవనం స్తంభించింది. రోడ్లు కొట్టుకుపోయి ఏపి, తెలంగాణ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల రైల్వే ట్రాక్ లకు నష్టం కలగడంతో అధికారులు రైళ్లను దారిమళ్లించారు. భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా 9మంది చనిపోయినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మున్నేరు వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను రంగంలోకి దించుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి హెలికాప్టర్‌ను రప్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్త పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. పునరావాస, రక్షణ చర్యలపై సీనియర్ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి సూచనలు చేశారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, వైద్య ఆరోగ్య శాఖ వంటి అత్యవసర శాఖల ఉద్యోగుల సెలవులను రద్దు చేసి రంగంలోకి దించాలని, జిల్లాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి చర్యలు తీసుకోవాలని టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్లను ఆదేశించారు సీఎం. ఎంపీ, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లోనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**జలదిగ్బంధంలో ఖమ్మం, మహబూబాబాద్**

భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలపై పడింది. ఖమ్మం పట్టణంలో మున్నేరు ఉధృతికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. ప్రకాశ్ నగర్ వద్ద మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వరద ప్రవాహానికి రైల్వే పట్టాలకింద కంకర కొట్టుకుపోయింది. ట్రాక్ దెబ్బతినడంతో ఆ రూట్ లో రైళ్ల ను నిలిపివేశారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో నిలిపివేసిన మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ ప్రయాణీకులకు స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు ఆహారపదార్థాలు, నీరు అందించారు. ప్రస్తుతం ట్రాక్ పునరుద్ధరణ పనులు సాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలో ఏర్పడ్డ పరిస్థితులపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ సికింద్రాబాద్ రైల్ నిలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు, పట్టాల మరమ్మతు, రైల్ సర్వీసుల పునరుద్ధరణపై చర్చించారు. అధికారులు విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లను పూర్తిగా రద్దుచేయడం లేదా దారి మళ్లించడం చేశారు. ఖమ్మం పట్టణాన్ని ఊహించని వరద చుట్టుముట్టింది. మున్నేరు నది ఉధృతంగా పారుతోంది. ప్రస్తుతం 27.5 అడుగుల ఎత్తులో మున్నేరు ప్రవహిస్తోంది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. పట్టణంలోని సగం కాలనీలు నీట మునిగాయి. ప్రకాశ్ నగర్ ప్రాంతం జలదిగ్బంధంలో ఉంది. ప్రకాశ్ నగర్ బ్రిడ్జిపై తొమ్మిది మంది ఉదయం నుండి చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు హెలికాప్టర్ ను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే చీకటి పడటంలో బ్రిడ్జిపైన చిక్కుకున్న వారి భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది"మున్నేరుకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక కొనసాగుతున్నాయి. నాలాల కబ్జా, మున్నేరు వరద ఒత్తిడితో నీరు బయటికి పోవడం లేదు." అని ఆయన అన్నారు.

# కేరళ రాజకీయాల్లో మీ టూ...

**తిరువనంతపురం :** మహిళా నేత ఆరోపణలతో కేరళ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం రేగుతోంది. కేరళ కాంగ్రెస్‌లో పరిస్థితి సినీ పరిశ్రమ 'కాస్టింగ్ కౌ'లా ఉందని కాంగ్రెస్ నేత సిమి రోజ్‌బెల్ జాన్ ఆరోపించారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి హేమా కమిటీ నివేదిక సంచలనం సృష్టిస్తోంది. ఆ నివేదిక వచ్చిన తరుణంలో కాంగ్రెస్ నాయకురాలి నుంచి ఈ ప్రకటన వచ్చింది. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక మాలీవుడ్ ను కుదిపేస్తుంది. ఈ కమిటీ ఏర్పడిన తర్వాత ఎంతోమంది నటీమణులు మీడియా ముందుకు వచ్చి తమకు ఎదురైన చేదు అనుభవాలు, వారి ఆవేదన పంచుకుంటున్నారు. ఈ పరిణామాల వేళ కేరళకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. 'క్యాస్టింగ్ కౌచ్' అనేది సినీ ఇండస్ట్రీకే పరిమితం కాలేదని.. రాజకీయాల్లోనూ ఈ విపరీత పోకడ ఉందని తాను ఆరోపించారు. కేరళ కాంగ్రెస్ పార్టీలో క్యాస్టింగ్ కౌచ్ తరహా పరిస్థితులు ఉన్నాయంటు సీనియర్ నాయకురాలు సిమీ రోజ్ వెల్ జాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. సిమి రోజ్‌బెల్ జాన్ ఆరోపణలపై రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేసింది. చాలా మంది తమ చేదు అనుభవాల గురించి నాతో కథనాలను పంచుకున్నారు. తన వద్ద ఆధారాలు ఉన్నాయని, సరైన సమయం వచ్చినప్పుడు బయటపెడతానని చెప్పింది. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది మహిళలు.. పురుష నేతల నుంచి అభ్యంతరకర




ప్రవర్తనను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళా నేతల పట్ల పదవుల ఆశ జూపి కొందరు సీనియర్ నేతలు వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని రోజ్ బెల్ ఆరోపించారు. అంతేకాకుండా.. నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారికే అవకాశాలు లభిస్తున్నాయని, తద్వారా కేరళ కాంగ్రెస్ విభాగంలో ఉన్నత స్థానాల్లో అర్హత లేని కొందరు మహిళలు ఉన్నారని అన్నారు. అయితే ఆమె ఆరోపణలు పార్టీలో అంతర్గత విభేదాలకు దారితీశాయి. ఆమెపై రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసింది. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. నటుడు దిలీప్ కారులో తనపై లైంగిక దాడికి రౌడీలను ఉపయోగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అతడిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల తన నివేదికను సమర్పించింది. దీని తర్వాత, మాలీవుడ్‌లోని చాలా మంది ప్రముఖ నటులపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో వారిపై కేసులు కూడా నమోదయ్యాయి. సిమి ఆరోపణల కారణంగా కాంగ్రెస్ రాజకీయాల్లో వివాదం రేపుతుందని భావిస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ, సీపీఎం కాంగ్రెస్‌ను కార్నర్ చేయవచ్చు. కాగా, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్)కి జస్టిస్ కె. హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న వ్యక్తులను ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపిస్తూ లెఫ్ట్ ఫ్రంట్ సోమవారం సచివాలయం ఎదుట నిరసన చేపట్టనుంది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల సమయంలో వడకర నియోజకవర్గంలో వివాదాస్పద 'కాఫీర్' 'స్క్రీన్‌షాట్‌లను' రూపొందించి ప్రచారం చేసిన వారికి పినరయి విజయన్ ప్రభుత్వం ఇచ్చిన రక్షణపై ప్రతిపక్షం కూడా నిరసన తెలుపుతుంది. ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వి.డి. సతీశన్ సెప్టెంబర్ 2వ తేదీ ఉదయం సచివాలయం ఎదుట నిరసన చేపట్టనున్నారు. ఈ ప్రకటనలో యుడిఎఫ్ కన్వీనర్ ఎం.ఎం.హసన్, కెపిసిసి అధ్యక్షుడు కె. సుధాకరన్, పి.కె. కున్హాలికుట్టి, పి.జె. జోసెఫ్, సి.పి. జాన్, అనూప్ జాకబ్, సిబు బేబీ జాన్ సహా పలువురు ప్రముఖులు ఈ నిరసనలో పాల్గొంటారు.

# ఆగమాగం.. రాత్రంతా బస్సులోనే

**వరంగల్:** తెలంగాణలో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకటాపురం శివారులోని వరద నీటిలో ఆర్టీసీ బస్సు శనివారం రాత్రి చిక్కుకుంది. వేములవాడ నుంచి మహబూబాబాద్‌కు వెళుతుండగా.. వెంకటాపురం వద్ద తోపనపల్లి చెరువు ఒక్కసారిగా పొంగి బస్సు నీటిలోనే చిక్కుకుపోయింది. ఆ సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా.. ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రంతా బస్సులోనే ఉండిపోయారు. తమను కాపాడాలని బంధువులు, అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కలెక్టర్ గ్రామానికి చేరుకుని ట్రాక్టర్ సాయంతో బస్సులోని ప్రయాణికులను రక్షించారు. అనంతరం వారిని స్థానికంగా ఉన్న ఓ పాఠశాలకు తరలించారు. వర్షం తగ్గిన తర్వాత ప్రయాణికులను వారి స్వగ్రామాలకు తరలిస్తామని చెప్పారు.

కారులో మృతదేహం

మరోవైపు, సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వైష్ణవి పాఠశాల సమీపంలోని వాగులో రెండు కార్లు, ఆటోలు




వరద ఉధృతికి కొట్టుకుపోగా.. కారులో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చారు. వరద ధాటికి డివైడర్ల పైనుంచి నీరు ప్రవహిస్తుండగా.. వాటిని పగలగొట్టి అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. అటు, అనంతగిరి, మేళ్లచెరువు రహదారులపై పూర్తిగా రాకపోకలు నిలిపేశారు. కోదాడ పెద్ద చెరువు మత్తడి దూకడంతో నయనగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శనివారం రాత్రి 8:30 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఈ వివరాలను వెల్లడించింది. అత్యధికంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో 299.8 మి.మీ, మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 298 మి.మీ, సూర్యాపేట జిల్లా చిలుకూరులో 297.8 మి.మీల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. చిన్నగూడురు 42.85, నెల్లికుదురు 41.65, పెద్దనాగారం 40.28, కొమ్మలవంచ 38.93, దంతాలపల్లి 33.25, మాల్యాల 33, మరిపెడ 32.4, లక్కవరం 31.98, కేసముద్రం 29.8, ఆమన్ గల్ 28, మహబూబాబాద్ 27.25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. రెడ్లవాడలో 43.55, కల్లెడ 27.88 సెం.మీల వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. అటు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలతో జన జీవనం స్తంభించింది. నగరంలోని పలు కాలనీలు నీట మునిగాయి. ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో వరద నీరు చేరి స్కూల్ బస్సులు నీట మునిగాయి. పాలేరు జలాశయంలోకి 40 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. వనపర్తి జిల్లాలోని సరళ సాగర్‌కు వరద పోటెత్తగా పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. అటు, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ ప్రమాదకరపు అంచుల్లో అలుగు పోస్తుంది. దీంతో పాలేరు గ్రామంలో ఇళ్లు నీట మునగడంతో ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వేల ఎకరాల్లో పంట నీట మునిగింది.

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ:** 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీవ్ర ఆక్షేపణ తెలిపింది. ఒక కేసులో నిందితులైనంత మాత్రాన వారి ఇళ్లను ఎలా కూల్చేస్తారంటూ ప్రశ్నించింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిపై బుల్డోజర్లను పంపిస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు చోటుచేసుకుటున్నాయి. బుల్డోజర్ న్యాయాన్ని అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరుపుతూ, ఒక వ్యక్తి ఏదైనా కేసులో నిందితుడిగా ఉన్నంత మాత్రాన ఆ కారణం చూపించి కూల్చివేతలను ఎలా చేపడతారని ప్రశ్నించింది. ఒకవేళ ఆ వ్యక్తి దోషిగా తెలినప్పటికీ చట్టం సూచించిన విధానాన్ని అనుసరించకుండా అతని ఆస్తిని కూల్చివేయకూడదని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజా రవాణా, రహదారులకు అడ్డంకిగా మారే అక్రమ కట్టడాలను తాము రక్షించడం లేదని కూడా ధర్మాసనం తెలిపింది. కూల్చివేతలకు సంబంధించి పాన్-ఇండియా బేసిసిలో మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉందని పేర్కొంది. దీనిపై ఇరు పక్షాలు తమ సూచనలు తెలియజేయవచ్చని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

## ఏడు వ్యవసాయ పథకాలకు గ్రీన్ సిగ్నల్



వ్యవసాయరంగానికి సంబంధించిన ఏడు కీలమైన పథకాలను కేంద్ర మంత్రివర్గం సోమవారం ఆమోదం తెలిపింది. ఈ పథకాలకు కేంద్రం దాదాపు రూ.14వేలు కోట్లు ఖర్చు చేయనున్నది. రూ.2,817 కోట్ల డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం, క్రాప్ సైన్స్ కోసం రూ.3,979 కోట్లు కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం ఈ నిర్ణయాలను గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వ్యవసాయ విద్య, నిర్వహణను బలోపేతం చేసేందుకు రూ.2,291 కోట్ల విలువైన కార్యక్రమానికి ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. పశువుల సుస్థిర ఆరోగ్యం, వాటి ఉత్పత్తి కోసం రూ.1,702 కోట్లతో స్కీమ్‌కి సైతం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఉద్యానవనాల సుస్థిర అభివృద్ధికి రూ.860 కోట్లతో మరో బృహత్తర పథకానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. దీంతోపాటు వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలను బలోపేతం చేసేందుకు రూ.1,202 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో సహజ వనరుల నిర్వహణకు సంబంధించిన పథకానికి రూ.1,115 కోట్లు వెచ్చించనున్నారు. ఏడు పథకాలకు రూ.13,960 కోట్లకుపైగా నిధులు కేటాయించినట్లు అశ్విని వైష్ణవ్ వివరించారు.ooo

## బీజేపీ జాతీయ సభ్యత్వ నమోదును ప్రారంభించిన మోదీ



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమం "సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్రనేతలు పాల్గొన్నారు.

**అత్యంత ప్రజాస్వామిక పార్టీ: అమిత్‌షా**

బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ అని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలను జేపీ నడ్డా స్వాగతించారు. దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బిజీ షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు విచ్చేశారని అన్నారు. ఆయన మనందరికీ స్ఫూర్తి, రోల్ మోడల్ అని ప్రశంసించారు. సంఘటన్ పర్వ్ ఎప్పుడు జరిగినా, ఎన్నడు అవసరమున్నా తన బిజీ సమయంలో కూడా ఆయన కొంత సమయం వెచ్చిస్తుంటారని చెప్పారు. అమిత్‌షా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రాధాన్యతనిచ్చే వారని గుర్తుచేశారు.

మిస్ట్ కాల్'తో బీజేపీలో చేరవచ్చు..

సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతోందని, 88 00 00 2024కు మిస్డ్ ఫోన్ కాల్‌తో సభ్యులు కావచ్చని బీజేపీ ఒక ట్వీట్‌లో తెలిపింది. పార్టీ సీనియర్ నేత అమిత్‌షా సైతం సోమవారం ఉదయం ఒక ట్వీట్‌లో బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ రోజు ఎంతో కీలకమైన, శుభదినమని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద, శక్తవంతమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ, జేపీ నడ్డా ప్రారంభిస్తున్నారని తెలిపారు. బీజేపీ శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీని సరికొత్త శిఖరాలకు (సభ్యత్వ నమోదును) తీసుకువెళ్లాలని కోరారు.

## ఓవర్ స్పీడ్...కేంద్ర మంత్రి కారుకు చలానా



**న్యూఢిల్లీ:** బీహార్‌లో అతివేగం కారణంగా కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ వాహనానికి ఈ-చలానా జారీ అయింది. చిరాగ్ పాశ్వాన్ ప్రయాణిస్తున్న వాహనం బీహార్‌లోని హాజీపూర్ నుంచి చంపారన్‌కు జాతీయ రహదారిపై వెళ్తుండగా ఈ-చలానా జారీ అయింది. పరిమితికి మించి వేగంగా వెళుతుండగా గుర్తించిన ఈ-డిటెక్షన్ సిస్టమ్ ఆయన వాహనానికి ఆటోమేటిక్ చలానా జారీ చేసినట్టు తెలుస్తోంది. కాగా, అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, మోటార్ వాహనాల చట్టం కింద రాష్ట్రంలోని 13 టోల్ ప్లాజాల వద్ద ఈ-డిటెన్షన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. చట్టాన్ని ఉల్లంఘిచినందుకు గతం వారం రోజుల్లో రూ.9.49 కోట్లు విలువచేసే 16,755 ఈ-చలానాలను బీహార్ రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు జారీ చేశారు. వీటిలో 9,676 చలానాలు ఇతర రాష్ట్రాల్లో రిజిస్టరయిన వాహనాలకు చెందినవి కాగా, 7,079 వాహనాలు బీహార్‌లో రిజిస్టర్ అయిన వాహనాలు ఉన్నాయి. ఈ-డిటెన్షన్ సిస్టం వాహనాలను చెక్ చేయడంతో పాటు, తగిన డాక్యుమెంట్లు లేకుంటే ఆటోమాటిక్ చలానాలను సైతం జారీ చేస్తుంది.

# మీ కష్టాలను గట్టెక్కించే బాధ్యత మాదే



-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. రెవెన్యూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వరద నష్టాన్ని అంచనా వేయాలని... నష్టం అంచనా నివేదిక ఆధారంగా పరిహారం అందిస్తామన్నారు. వరద బాధితులకు తక్షణ రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించారు. పశువులు మరణిస్తే రూ.50 వేలు... గొర్రెలు, మేకలు కోల్పోయిన వారికి రూ.5 వేల చొప్పున ఇస్తామన్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లను నిర్మిస్తామన్నారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘురాం రెడ్డి ఉన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మంత్రులు, అధికారులు రోజంతా వరద బాధితుల కోసమే కష్టపడుతున్నారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిద్ర లేకుండా శ్రమిస్తున్నారని తెలిపారు. దాదాపు గత డెబ్బై ఏళ్లలో ఇంతటి వర్షాన్ని చూడలేదని పెద్దలు చెబుతుంటే తెలిసిందన్నారు. భారీ వర్షాల వల్ల రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కష్టపడి కొనుకున్న నిత్యావసర వస్తువులు సహా అన్నీ నీటి పాలయ్యాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కుటుంబానికి బియ్యం, ఉప్పు, పప్పులు, మంచినీరు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వరద నష్టాన్ని అంచనా వేస్తారన్నారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ధైర్యం చెప్పారు.

### రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి

సూర్యాపేట : రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు.

ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు.

సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలి. రాజకీయాలకు ఇది సమయం కాదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నేడు 11 జిల్లాల్లో భారీ వర్షాలు..
# అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన సీఎస్

-మొదటిపేజీ తరువాయి

మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఈ టెలికాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి.. ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికు గత నాలుగైదు రోజులుగా వానలుపడుతున్నాయని, రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. పోలీస్, తదితరశాఖలతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్ జిల్లాకు 31 సభ్యులు, నాలుగు బోట్లు ఉన్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని.. నీటి పరిమాణం ఎక్కువైతే పరీవాహక ప్రాంతాల్లో ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుంచి వచ్చే వరద గురించి తెలుసుకొని జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధితశాఖల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఏ రకమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాలు చేసి 24గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్‌లను సైతం సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

# హైడ్రాతో వెన్నులో వణుకు



హైదరాబాద్ : తెలంగాణలో ఇప్పుడు హైడ్రా పేరు చెబితే చాలు ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుడుతోంది. నగరంలో చెరువులను ఆక్రమించిన బడా బాబులు, రాజకీయనేతల బంధువులు, చివరికి అధికార పార్టీ నేతల్లో సైతం హైడ్రా తీరుతో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉంటే కూల్చివేతలలో భాగంగా ఇప్పటి వరకూ ఎన్ కన్వెన్షన్ వంటి సెలబ్రెటీల ఆస్తులనే కాదు, పేదల గుడిసెలు, ఇళ్లు సైతం హైడ్రా బుల్డోజర్ దెబ్బకు నేలమట్టమైయ్యాయి. ఇంతలా చెరువులు ప్రక్షాళన పేరుతో దూసుకుపోతున్న హైడ్రాపై జనం ఏమంటున్నారు. హైదరాబాద్ నగరవాసుల స్పందన ఎలా ఉందంటే.. "చెరువులు ఆక్రమణలు కూల్చివేడయం మంచి నిర్ణయమే. కానీ పెద్ద భవనాలు వరకూ ఓకే. కానీ చిన్న ఇళ్లు నిర్మించుకుని గత ఇరవై ఏళ్లుగా అక్కడే జీవిస్తున్న కుటుంబాల పరిస్థితి ప్రభుత్వం ఆలోచన చేయాలి. తెలంగాణ రాకముందు ఉన్న పేదవారి ఇళ్లను వదిలేయాలి. రాష్ట్రం ఏర్పాటు తరువాత ఏర్పడ్డ కట్టడాలను టార్గెట్ చేస్తే బాగుంటుంది. గుడిసెల్లో జీవించేవారు ఇళ్లు కూలిపోతే రోడ్డున పడతారు. వారి గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. రాజకీయ కక్షతో చేస్తున్నట్లు ఎక్కడా అనిపించడం లేదు. జనం ప్రయోజనం కోసమే హైడ్రా అనిపిస్తుంది. వరద ముంపు సమస్య ఉండదు" – వెంకటేశ్వరరావు, హైదరాబాద్."హైడ్రా పనితీరు అద్భుతంగా ఉంది. ఇది తప్పుదోవ పట్టకుండా చూడాలి. తెలంగాణకు చెరువులు జీవనాధారం. చెరువులు లేనిదే తెలంగాణ లేదు. కాబట్టి చెరువులు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా ఇలాగే కొనసాగించాలి. ఏకపక్షంగా వెళుతున్నాడా.. లేదా అని ఇప్పడే చెప్పలేం. ప్రతి ఒక్కరూ హైడ్రా పనులను గమనిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల అవినీతికి లొంగకుండా ఇలా ముందుకు వెళతారా.. లేదా అనేది ముందు ముందు చూడాలి" – క్రిష్ణ, నగరవాసి"హైదరాబాద్ లో కాస్త వర్షం పడితే చాలు రోడ్లు నీటితో నిండిపోతున్నాయి. చాలా ఇబ్బంది పడుతున్నాము. నాళాలు ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాల వల్లనే వరద ముంపు నగరంలో విపరీతంగా పెరిగింది. ఆక్రమించిన వాళ్లకు కూల్చేస్తుంటే కోపం రావడం సహజం. విమర్శలు హైడ్రా పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని కోరుతున్నాము. నాగార్జున వంటి హీరో ఆక్రమణలే కూల్చేశారంటే పారదర్శకంగా ముందుకు వెళ్తున్నారు అనిపిస్తోంది. ఎవరికి భయపడకుండా రంగనాథ్ ధైర్యంగా ముందుకు వెళ్తుండటం మంచి పరిణామం" – అమ్జాద్'హైడ్రా యాక్షన్ చాలా బాగుంది. రాజకీయాలు అంటేనే విమర్శలు సహజం. ఇది డేరింగ్ నిర్ణయం. ప్రజల మద్దతు కచ్చితంగా ఉంది. హైడ్రా దూకుడు చూస్తుంటే ఇలా కొనసాగిస్తుందనే అనుకుంటున్నాం. ఇప్పుడు హైదరాబాద్ లో ప్రభుత్వ భూమి కబ్జా చేయాంటే భయపడుతున్నారు. భవిష్యత్ లో కూడా ఆక్రమణలకు ఎవరూ పూనుకోరు. చెరువులను పూడి ఇళ్లు కట్టుకుంటే భవిష్యత్ లో అది పేదవారికైనా, సెలబ్రెటీలకైనా ఎవరికైనా ప్రమాదమే. ఆక్రమణదారులు ఎవరైనా చర్యలు తీసుకోవడం తప్పులేదు.సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు తిరుపతి రెడ్డికే హైడ్రా నోటీసులు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు? ఆక్రమణలే మొదట కూల్చేసింది. కాపాడుకోవాలి అంటే సొంత పార్టీ నేతలను ఎవరూ టార్గెట్ చేయరుకదా. మొదట్లో హైడ్రా ఏం చేస్తుందిలే అనుకున్నారు ఆక్రమణదారులు. ఇప్పుడు గుండెల్లో హడల్ పుడుతుంది.ఇనాళ్లు ప్రభుత్వ నిర్ణయాలతో పేదవాళ్లే దెబ్బతింటారు. అనే అభిప్రాయాం అందరిలో ఉండేది. ఇప్పుడు హైడ్రా చర్యలు తీసుకుంటున్న విధానం చూస్తుంటే పేదలు, పెద్దవాళ్లు అంతా ఒకటే అనే భావన కలుగుతోంది" అని ప్రజలు చెబుతున్నారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవానికి ముఖ్య అతిథిగా అమిత్ షా

కేంద్రమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన ఖరారైంది. ఈ నెల 17న హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొననున్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. సెప్టెంబరు 17వ తేదీన పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై రేపు (సెప్టెంబరు 3) పార్టీ నేతలతో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమావేశం కానున్నారు.

## జాతీయ విపత్తుగా ప్రకటించండి...

-మొదటిపేజీ తరువాయి

ఈ రోజు, రేపటి పరిస్థితులపై వాతావరణ శాఖ అధికారులను అడిగారు. ఊహించిన దానికన్నా ఎక్కవ వర్షాలు వచ్చాయని, గతంలో అయిదేళ్లకో, పదేళ్లకో ఇలా వచ్చేవని.. ఇటీవల తరచూ వస్తున్నాయని, దీనిపై మరింత అధ్యయనాలు జరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ రోజు, రేపు ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే వెంటనే సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షణ కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు. చెరువులు, కల్వర్టులు, లోలెవల్ కాజ్‌వేలు ఇతర ప్రదేశాల్లో వివిధ శాఖల అధికారులతో పర్యవేక్షణ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ పరిస్థితులపై ప్రతి మూడు గంటలకో బులెటిన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.వర్షాలు, వరదలతో చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు, పాడి పశువులకు ఇచ్చే పరిహారం రూ.30 వేల నుంచి రూ.50 వేలకు, మేకలు, గొర్రెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.పంట నష్టంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.లక్షన్నర ఎకరాలకుపైగా పంట నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. 4 లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వార్తలు వస్తున్నాయని, తక్షణమే రంగంలోకి దిగి పంట నష్టం వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కామారెడ్డిలో వరదలు వచ్చినప్పుడు పంట నష్ట పరిహారం వెంటనే విడుదల చేశామని, ప్రస్తుతం అలా చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా వివరాలను సమగ్రంగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వ బృందాలు సైతం తక్షణమే పంట నష్ట పరిశీలనకు వచ్చే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

### యువ పోలీసులకు ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ...

రాష్ట్రంలోని 8 బెటాలియన్లలో మూడో వంతు యువ పోలీసులకు ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీజీపీని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్ నుంచి తక్షణం ఎందుకు అందడం లేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మనం పెట్టిన ఇండెంట్ ఆధారంగా వాళ్ల దగ్గర ఉన్న బలగాలను పంపుతారని, ఇందుకు సమయం పడుతుందని అధికారులు బదులిచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి మన బెటాలియన్లలోని యువ పోలీసులకు ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ సమస్యగా ఉంటుందని అధికారులు తెలపగా.. ఎంత ఖర్చయినా ఫర్వాలేదని, వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. ఒడిశా, గుజరాత్‌ల్లో అలా శిక్షణ ఇచ్చి బృందాలు ఏర్పాటు చేసుకున్నాయని అధికారులు తెలపగా... అవసరమైతే అక్కడి విధానాలను అధ్యయనం చేయాలని, అక్కడి అనుభవం ఉన్నవారితో శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు. దానికోసం ఒక మాన్యువల్ రూపొందించాలని, ప్రతి సీజన్ ముందు శిక్షణ ఇప్పించిన సిబ్బందితో రిహార్సల్స్ చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వర్షాలకు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటాం

హైదరాబాద్ : భారీ వర్షాలకు సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ఆయన వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అధికారులు సెలవులు రద్దు చేసుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలపై ప్రజలనుఎ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వానలతో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. అలాగే అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దన్నారు. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం రెస్క్యూ ఆపరేషన్ చేపడుతోంది... రేవంత్ ప్రభుత్వం చేసింది జీరో

-మొదటిపేజీ తరువాయి

కాపాడింది 'బిగ్ జీరో' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందని మండిపాటు

వరదల నేపథ్యంలో సహాయక చర్యలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వరదలో ఖమ్మంలో రాణి గారు, వారి ముగ్గురు పిల్లలు చిక్కుకుంటే ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. మధిర నుంచి వారి బంధువులు గజఈతగాళ్లని రప్పించి వారే ప్రాణాలు కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంటే... ఒక జేసీబీ డ్రైవర్ సోదరుడు తన ప్రాణాలకు తెగించి తొమ్మిది మంది ప్రాణాలను కాపాడారన్నారు. ధైర్యం చెప్పి రక్షించాల్సిన మంత్రులు, చివరికి దేవుడే దిక్కు అని చేతులెత్తేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వరద బాధితులకు రూ.25 లక్షల నష్టపరిహారం డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటారా? అని నిలదీశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రజా సమస్యలు ఎత్తిచూపినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వరదలతో సతమతమవుతున్న ప్రజలు సాయం కోరితే లాఠీఛార్జ్ చేస్తారా? సిగ్గు తెచ్చుకోండి... సీఎంగారూ! అని మండిపడ్డారు.

## హైడ్రా కూల్చివేతల్ని వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కూల్చివేతల అంశం హైలెట్ అవుతోంది. హైడ్రా పేరుతో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసిన రేవంత్ రె?డి చెరువుల ఆక్రమణ దారులకు ట్రయిలర్ చూపిస్తున్నారు. అక్రమాలపై పోరాటంలో రేవంత్ రెడ్డి తెగువ చూపిస్తున్నారని ఆయనకు అండగా ఉండాలన్న అభిప్రాయం ప్రజలకు వచ్చేలా చేసుకోగలిగారు. దీంతో హైడ్రా కూల్చివేతలకు ప్రజల మద్దతు లభిస్తోంది. వీలైనంత వరకూ ప్రజలకు ఇబ్బంది కగలకుండా.. పెద్దల ఆక్రమణలను కూల్చేస్తున్నారు. కొత్తగా ఆక్రమణలు జరగకుండా భయం కల్పిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలపై ఇతర పార్టీలు వ్యతిరేకించడం లేదు. జనాల నుంచి సానుకూలత వస్తూండటమే దీనికి కారణం. అయితే బీఆర్ఎస్ పార్టీ మాత్రం కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. బుల్డోజర్ రాజ్ వద్దని కేటీఆర్ అంటున్నారు. బీఆర్ఎస్ నేతల్ని టార్గెట్ చేయడానికే హైడ్రా తెచ్చారని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారు. హరీష్ రావు మరింత దూకుడుగా కూల్చివేతల్ని వ్యతిరేకిస్తున్నారు. అయితే పేదల ఇళ్లు తొలగిస్తున్నారని అంటున్నారు. బీజేపీ కూడా కూల్చివేతల్ని సమర్థిస్తోంది. వారు పాతబస్తీలో ఓవైసీ ఆక్రమణల్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే అవి కాలేజీలు కావడంతో విద్యార్థుల చదువుల దృష్ట్యా కొంత సమయం ఇస్తామని హైడ్రా ప్రకటించింది. అంటే.. బీఆర్ఎస్ మాత్రమే నికరంగా కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. చెరువుల్లో కబ్జాలు చేయగలిగేది పలుకుబడి ఉన్న బడాబాబులేనని అందరికీ తెలుసు. సామాన్యులు అయితే చెరువుల్లో చెత్త వేయడానికి కూడా భయపడతారు. ఇక కబ్జాలు చేసేంత సీన్ ఉండదు.

## సంపాదకీయం

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కాస్మొటిక్స్!

మనం నిత్యం వాడుకునే సౌందర్య సాధనాలు లేదా కాస్మొటిక్స్‌తో మహిళలకు ప్రత్యేక అవ్యాజమైన అవిభాజ్య ప్రేమలు పెనవేసుకుంటున్నాయి. అందంగా కనిపించాలనే మిషతో మనం అనేక రకాలైన కాస్మొటిక్స్‌ను విచక్షణారహితంగా, అవగాహన లేమితో అధిక మోతాదులో వాడడం మనకు అనాదిగా అలవాటు అయ్యింది. ఏ శుభకార్యానికి హాజరు కావాలనుకున్న గంటల పాటు మేకప్ చేసుకోవడం, మార్కెట్‌లో ముంచెత్తుతున్న అనేక రకాల కాస్మొటిక్స్‌ను ముఖమంతో పూసుకోవడం డిజిటల్ యుగపు మహిళకు దురలవాటుగా మారింది. ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్న కాస్మొటిక్స్ తయారు చేసే కంపెనీలు ప్రసార మాధ్యమాల్లో గుప్పిస్తున్న వ్యాపార ప్రకటనల బుట్టలో పడిపోయి ఒకే రోజులో అందంగా మారుతామనే దురాశతో వేల రూపాయలు వెచ్చించి వివిధ రకాల కాస్మొటిక్స్‌ను ఖరీదు చేసుకొని చర్మానికి పూసుకుంటూ లేదా బ్యూటీ పార్లర్ వెళ్లి మన ముఖాన్ని/శరీరాన్ని వారి చేతుల్లో పెట్టి మన ఆరోగ్యాన్ని, అందాన్ని శాశ్వతంగా పాడుచేసుకుంటున్నామని నిపుణులు హెచ్చరించడం విని కూడా పెడ చెవిన పెట్టడం నవ్య వనితలకు అలవాటు అయ్యింది. ఇలాగే కొన్ని ఏండ్ల పాటు కాస్మొటిక్స్‌ను విచక్షణారహితంగా వాడడం వల్ల సహజ చర్మ ఆయిలీ ధర్మాలు, అత్యవసర విటమిన్లు, ఖనిజ లవణాలను కోల్పోయి తీవ్ర అనారోగ్యాలు, చర్మ వ్యాధులు, ప్రమాదకర రోగాలు కలుగుతాయని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

1. చర్మ వ్యాధులు: కాస్మొటిక్స్‌ను ముఖానికి రాసుకున్నపుడు సూక్ష్మ చర్మ రంధ్రాలు శాశ్వతంగా మూసుకుపోయి మొటిమలు, గడ్డలు, నల్లని రంధ్రాలు, చికాకు లేదా ఇర్రిటేషన్, చర్మ ముడతలు పలు రకాలైన ప్రమాదకర దుష్ప్రభావం కలుగుతాయి. మన చర్మ ధర్మానికి విరుద్ధమైన కాస్మొటిక్స్ వాడినపుడు మన చర్మం అతిగా పొడి పారడం లేదా ఆయిలీ రూపంలోకి మారడం కూడా గమనించారు. సౌందర్య సాధనాల్లో వాడే ఫార్మాల్డిహైడ్/పారాబెన్స్ లాంటి రసాయనాలతో చర్మ క్యాన్సర్ ప్రమాదం కూడా పెరగవచ్చని హెచ్చరిస్తున్నారు.

2. నేత్రాలపై దుష్ప్రభావాలు: మనం వాడే కాస్మొటిక్స్ ప్రభావంతో కంటి చికాకు లేదా దురద, మంట కలుగుతాయని గమనించాలి. మార్కెట్‌లో లభించే పలు కాటుకలు కూడా నేత్రాలపై ప్రమాదక ప్రభావాలను చూపుతున్నాయి. దీర్ఘకాలం పాటు ఈ దురలవాటును కొనసాగిస్తే కళ్ల చుట్టు నల్లని సర్కిల్స్ కూడా ఏర్పడి శాశ్వతంగా అందవిహీనంగా మారే అవకాశం కూడా ఉండవచ్చని తెలుసుకోవాలి.

3. ఎలర్జిక్ దుష్ప్రభావాలు: కొన్ని రకాలైన కాస్మొటిక్స్ వాడడం వల్ల ఎలర్జీ చర్యలు జరుగుతాయి. ఈ ప్రతికూల చర్యలతో ఎలర్జిక్ డెర్మటైటిస్, ఫోటో డెర్మటైటిస్, కాంటాక్ట్ యుర్టికారియా లాంటి దుష్ప్రభావాలను చూపిస్తున్నాయి. కాస్మొటిక్స్‌లో ఎక్కువ కాలం నిలువ ఉంచడానికి వీలుగా వాడే ప్రిజర్వేట్యూవ్స్‌తో పాటు సువాసన వెదజల్లడానికి వాడే ఫ్రాగ్రెన్స్ రసాయనాల మోతాదు మించితే తీవ్ర చర్మ వ్యాధులు, చర్మ రంగులు మారడం, ఎర్రబారడం కూడా కలుగుతాయి.

4. లెడ్ పాయిజనింగ్: కొన్ని రకాలైన లిప్‌స్టిక్స్ (పెదవులకు పూసుకునే సాధనాలు) వాడడం వల్ల పెదవుల చర్మం రంధ్రాలు మూసివేయబడడంతో పాటు దాని తయారీలో వాడే విష ప్రభావం కలిగిన సీసం లేదా లెడ్ వల్ల శరీరంలోకి ప్రవేశించి బ్రేయిన్ డ్యామేజ్, ప్రవర్తనలో ప్రతికూల మార్పులు, కండరాల సమన్వయ లోపం, వినికిడి లోపం, కంటి జబ్బులు, అధిక రక్త పోటు లేదా బిపీ కూడా కలుగుతాయని తెలుసుకొని మసలు కోవాలి.

4. ఇతర రకాల దుష్ప్రభావాలు: సౌందర్య సాధనాలను పరిమితులకు మించి లేదా వ్యాపార ప్రకటనలు చూసి మోజులో పడి వాడితే చర్మ దురదలు, రంగు మారడం, ముఖ చర్మం సున్నితత్వాన్ని కోల్పోవడం, త్వరగా ముసలితనపు ముఖం రావడం లేదా ఏజింగ్, అనాఫిలాక్టిక్ షాక్ లాంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయి. కొన్ని రకాల కాస్మొటిక్స్ వాసనలు పీల్చితే శ్వాసకోశ కణజాలం డ్యామేజ్ కావడంతో పాటు లంగ్ క్యాన్సర్ కూడా కలిగే అవకాశం ఉంటుంది. కాస్మొటిక్స్ వాడుకునే సన్మార్గాలు: మన చర్మానికి తగిన కాస్మొటిక్స్‌ను చర్మ వైద్య నిపుణుల సిఫార్సు మేరకు మాత్రమే వాడాలి. చర్మాన్ని తేమగా ఉంచడానికి వాడే సరైన మాశ్చరైజర్లు మన చర్మ సహజ లక్షణాలను కాపాడుతాయి. సౌందర్య సాధనాలు వాడిన తర్వాత ఇంటికి చేరగానే తప్పనిసరిగా మేకప్‌ను పూర్తిగా తొలగించాలి. ఒకరు వాడే కాస్మొటిక్స్‌ను మరొకరు వాడకూడదు. సూర్య కిరణాల నుంచి చర్మాన్ని రక్షించుకోవడానికి సరైన 'సన్‌స్క్రీన్ లోషన్స్' లేదా తగిన మాశ్చరైజర్స్ వాడడం మంచిది. ప్రతి రోజు మేకప్ చేసుకుంటూ పలు రకాల కాస్మొటిక్స్ వాడిన వారికి దుష్ప్రభావాలు తప్పనిసరిగా కలుగుతాయని తెలుసుకోవాలి. సౌందర్య సాధనాల మాడడాన్ని తగ్గించుకోవడం, తప్పనిసరి అయినపుడు వైద్యుల సలహాలతో వాడడం ఉత్తమ మార్గం. సహజ అందాన్ని మింగడానికి సిద్ధంగా ఉన్న కాస్మొటిక్స్‌కు దూరంగా, మన శరీర చర్మాన్ని శుభ్రంగా ఉంచుకుంటూ చిరునవ్వుల సహజ సౌందర్య సాధనాన్ని విరివిగా వాడుతూ మన చర్మ ఆరోగ్య కాంతులను, ముఖ సౌందర్యాన్ని మనమే కాపాడుకుందాం

## ఆత్మగౌరవానికి ఊపిరిపోసిన

# జమలాపురం కేశవరావు



నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరి పోయడమే ఏకైక లక్ష్యంగా జీవితాంతం మందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్ర మహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచు కుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదు లందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు.

దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెం లో ప్రాథమిక విద్య అనంతరం, హైదరా బాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించి నందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలాపించ నివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని హెచ్చరించారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యారు.

1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనారు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్దనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగ డుగునా పోలీసులను మొహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఉహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మా గాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యాగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమిందార్లను విమర్శించమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల ఏరివేత పేరిట జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. "మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నిన నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వచ్చినట్లు అనిపిస్తున్నది." అని డోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు. సర్దార్ కేశవరావు భాషారాష్ట్ర సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకి. తెలంగాణ అస్తిత్వాన్ని స్థిరీకరించాలని కోరుకున్నారు. కన్నడ, మరాఠీ భాషా ప్రాంతాలతో కలిసి పోయిన హైదరాబాద్ రాష్ట్రం అలాగే ఉండాలని వాంచించారు. అలాగే జమిందారి, జాగిర్దారీ వ్యవస్థలతో అతలాకుతలమైన తెలంగాణను విశాలాంధ్రలో కలిపినట్లయితే ఏమాత్రం మేలు జరగదని నొక్కి చెప్పారు. విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయకుండా విశాలాంధ్ర ఏర్పాటు వల్ల స్థానికులపై స్థానికేతరుల అజమాయిషీ ఆరంభ మవుతుందని ముందుగానే ఊహించిన అనుభవశాలి ఆయన. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు..

# శుభప్రదం... భాద్రపదం

తెలుగు మాసాల్లో ఆరవ మాసం భాద్రపదం. చాంద్రమానం ప్రకారం పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరాభాద్ర నక్షత్రం ఉండే మాసానికి భాద్రపద మాసమని పేరు. వర్షాలు అధికంగా కురిసే మాసం. ఏకాన్న ఆహార వ్రతాచరణ వల్ల ధనం, ఆరోగ్య ప్రాప్తి కలగగలవని విశ్వాసం. భాద్రపద శుక్ల పక్ష విదియ కల్కి జయంతిగా, తృతీయ హరితాళికా వ్రతం, పదహారు కుడుముల తద్దిచేస్తారు. కొందరు సువర్ణగౌరీ, హరితాళికా, షోడశోమా వ్రతాచరణ కూడా చేస్తుంటారు. మనువులలో నాలుగవ వాడైన తామస మన్వంతరాది. చవితి ఆదిదేవుడైన వినాయక చతుర్థి. భవిష్య పురాణం ప్రకారం పంచమి రజస్వల అజ్ఞాత దోషాల నివారణకై స్త్రీలు ప్రాయశ్చిత్తానికై రుషి పంచమి వ్రతాన్ని ఆచరిస్తారు. సూర్యపూజకు సూర్య షష్ఠి ఉద్దిష్టమైనదని చతుర్వర్గ చింతామణి, పురుషార్థ చింతామణి, కృత్యసార సముచ్చయములు వివరిస్తున్నాయి. స్కంద దర్శనం చేసుకోవాలని స్మృతి కౌస్తుభం పేర్కొంటున్నది. మంథా షష్ఠి, దేవీషష్ఠి, లలితాషష్ఠి, చంపాషష్ఠి పేర్లతో వ్రత గ్రంథాలలో ప్రస్తావనలు ఉన్నాయి. లలితా సప్తమిగా అమాదేర్ జ్యోతిషీ, అలంకార పూజ చేయాలని నీలమత పురాణం పేర్కొంటుండగా, ద్వాదశ సప్తమి, అనంతఫల సప్తమి, పుత్రసప్తమి, ఫల సప్తమి, అపరాజితా సప్తమి, మున్నగు వ్రతాలను చతుర్వర్గ చింతామణి పేర్కొంటున్నది. అష్టమిని శ్రీకృష్ణుని చిత్తాన్ని లయింపచేసి, కృతార్థురాలైన శుభదినం రాధాష్టమిగా, గణేశ చతుర్థి వెళ్ళిన మూడు దినాలకు ఆరంభమై మూడు రోజులు ఉండే గౌరీ పర్వంగా, నవమి దినాన్ని దుర్గా పూజనం చేయాలని స్మృతి కౌస్తుంబీ నందికా నవమీ, గోధుమ నవమీ అని నీలమత పురాణం, శ్రీవృక్ష నవమీ వ్రతాన్ని చతుర్వర్గ చింతామణి, అదు:ఖ నవమీ అని ఆమాదేర్ జ్యోతిషీ పేర్కొంటున్నాయి. దశమి నాడు దశావతారాలను అవతార ప్రతిమలతో పూజించడం, దేవతలకు రుషులకు పితరులకు తర్పణాల్విడం, కృత్యాలుగా చెప్పబడినాయి. ఏకాదశిని పరివర్తిన ఏకాదశి అంటారు. విష్ణువు ఆషాఢ శుక్ల ఏకాదశినాడు నిద్రకు ఉపక్రమించి, రెండు మాసాల అనంతరం ఒత్తిగిలే దినంగా సందర్భంగా పరివర్తినేకాదశి, పార్శ్వ పరివర్తినేకాదశిగా పేరు వచ్చింది. విష్ణువు ఐదవ అవతారమైన వామనునికి ప్రీతి పాత్రమైనదిగా, శ్రవణా నక్షత్రంతో కూడిన శుక్ల ద్వాదశిని వామన జయంతిగా జరుపుకుంటారు. శుక్ల పక్షంలో తిథి ద్వాదశి,



శ్రవణా నక్షత్రం ఉన్న ఈ రోజునే వామనా వతారానికి శ్రీకారం చుట్టాడు శ్రీహరి. ప్రహ్లాదుడి మనవడైన బలిచక్రవర్తి పరమ ధార్మికుడు. అతడు స్వర్గాన్ని జయించడంతో దేవతలు అక్కణ్ణుంచి వెళ్లిపోవాల్సి వస్తుంది. బలిచక్రవర్తిని సంహరించకుండానే అతడి నుంచి స్వర్గాన్ని తీసుకుని దేవతలకు ఇచ్చేందుకు%ౌ% అదితి, కశ్యప ప్రజాపతులకు బిడ్డగా జన్మిస్తాడు శ్రీహరి. సకల భూమండలాన్నీ స్వర్గాన్నీ దానంగా పొందుతాడు. దానికి ప్రతిగా సుతల లోకాన్ని బలిచక్రవర్తికి ఇచ్చి, చివరిలో మోక్షాన్ని ప్రసాదిస్తాడు. అందుకే ఈ రోజున శ్రీహరిని స్మరించినంతనే మోక్షం లభిస్తుందట. శ్రవణ ద్వాదశి, వామ ద్వాదశి, విజయ ద్వాదశి అని పిలుస్తారు. అనంత పద్మనాభ చతుర్దశినాడు అనంతుని పూజకు ఉద్దిష్టమైనది. శ్రావణ పౌర్ణమి నాడు ఉపాకర్మ చేసుకోని వారు భాద్రపద పౌర్ణమినాడు యజ్ఞోపవీత ధారణలు గావిస్తారు. ఈనాడు భగవత పురాణాన్ని దానమిస్తే పరమపదం కలుగుతుందని విశ్వాసం. నిష్ఠాపరులు నాందీ శ్రాద్ధం, పితృశ్రాద్ధం ఈనాడు విధిగా చేయాలని చెపుతారు. ఉమా మహేశ్వర వ్రతాచరణ కూడా ఉంది. భాద్రపద బహుళ పాడ్యమి నుంచీ మహాలయ పక్షాలు ప్రారంభ మవుతాయి. దీన్నే పితృదేవతలకు ఇష్టమైన కాలంగా చెబుతారు. ఈ పదిహేను రోజులూ నిత్యం తర్పణాలు వదలడం, శ్రాద్ధ విధులను నిర్వహించడం ద్వారా పితృదేవతల అనుగ్రహాన్ని పొందుతారు. పాడ్యమి నుంచి అమావాస్యవరకూ వీటిని ఆచరించలేని వారు కనీసం మహాలయ అమావాస్య రోజైనా పితృదేవతల ఆరాధన చేయాలి. వేదకాలం నుండి ఇది ఆచరణలో ఉంది. బహుళ తదియను ఉండ్రాళ్ళ తద్దిగా తెలుగువారు వ్యవహరిస్తారు. పార్వతి శివుని గూర్చి తపస్సు చేయగా, మహేశ్వరుడు ప్రత్యక్షమైన దినంగా ధర్మసింధువు పేర్కొంటున్నది. పంచమి నాడు నాగపూజ చేయడం, రుషుల పూజనం ద్వారా సప్తర్షుల అగ్రహం పొందడం పేర్కొన బడినాయి. అష్టమి జీమూత వాహన పూజ, నవమి నాడు దుర్గాపూజ, గౌరీపూజలు చేయాలని నీలమత పురాణాధారాలు. ఏకాదశి నాడు ఇంద్రైకాదశిగా, ద్వాదశి నాడు ద్వాపర యుగాదిగా తిథితత్వం, కృష్ణ త్రయోదశి కలియుగాది దినంగా పేర్కొనబడినాయి. చతుర్దశి నాడు మాస శివరాత్రి, మరునాడు మహాలయ అమావాస్యగా జరుపుకోవడం సనాతన సంప్రదాయం. ఇంత విశేషమైన మాసం కాబట్టే కలియుగం భాద్రపద కృష్ణపక్ష త్రయోదశి ఆశ్లేష నక్షత్ర వ్యతీపాత యోగం అర్ధరాత్రి సమయము నందు కలియుగం మొదలైందంటారు. భాద్రపదం అంటే కేవలం ఒక మాసాన్నో ఒక నక్షత్రాన్నో కాకుండా ప్రజలంతా భద్రంగా ఉండాలన్న ఆకాంక్షనూ సూచిస్తుందని పెద్దలు చెబుతారు.

# సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలి





**పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.**

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

**చింతపల్లి, సెప్టెంబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరుయాత్ర ఎస్ఎఫ్ఐ చందూరులో ప్రారంభమై చింతపల్లిమండల కేంద్రముకు చేరుకోవడం జరిగింది. అనంతరం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళిఅర్పించడం జరిగింది. ఈ యాత్ర ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 9 నెలలు గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం ఏ విధంగా అందుతుందో సమాధానం చెప్పాలని అన్నారు . అత్యాచారాలు మానభంగాలు దౌర్జన్యాలు దోపిడీలు చేసి జైల్లో ఉన్న ఖైదీకి 60 రూపాయలతో భోజనం పెడుతుంది రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశానికి కాబోయే భావి భారత పౌరులు దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని ఉపన్యాసాలలో మాట్లాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నాయకులకు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల బాధలు ఏమాత్రం తెలియడం లేదన్నారు. హాస్టళ్లకు రావలసింది జిల్లా కలెక్టర్ కాదు స్థానిక ప్రజాప్రతినిధులు హాస్టల్లో కొచ్చి హాస్టల్లో విద్యార్థులతో పడుకొని విద్యార్థులు తినే భోజనం చేస్తే విద్యార్థుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. మార్పు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇవాళ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలలకు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా విద్యార్థుల రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందని చెప్పేసి ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు జాతలు సైకిల్ యాత్రలు మోటార్ సైకిల్ యాత్రలు ప్రారంభించి విద్యార్థులు పడుతున్న సమస్యలను తెలుసుకొని పాలక ప్రభుత్వాలకు కనువిప్పు కలిగి ఎందుకు సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ లో వేలాదిమంది విద్యార్థులతో ఈ ప్రభుత్వంతో చావోరేవో తెలుసుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఒక బలమైన విద్యార్థి ఉద్యమాన్ని సమరశీల పోరాటాలతో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కారం చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పోరాటానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు అద్దంలో అవస్థలు పడుతున్నారు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ముందుకు రావడం లేదని అన్నారు.

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్ సిమెంట్ సుమారు 8250 కోట్ల రూపాయలు బకాయిల్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్లను విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పాలక ప్రభుత్వంలో ఒక సమగ్రమైన చర్చ జరిగేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం శాఖ మంత్రి ఉన్నాగాని విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు తక్షణమే తెలంగాణ విద్యాశాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలని చెప్పేసి ఈ యొక్క మోటార్ సైకిల్ యాత్ర డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోటార్ సైకిల్ యాత్రకు విద్యార్థులు మేధావులు తమవంతు సహాయం సహకారాలు అందించి యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఈ యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులో పాలక ప్రభుత్వాలపైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య కుర్ర సైదా, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్ ,వీరన్న ,సాయి, పావని, మౌనిక, స్పందన, దున్న రవి, కిరణ్ , సంపత్ నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ కాలనీఅలుగు కాలువను పరిశీలించిన అధికారులు.





**తుర్కయంజాల్, సెప్టెంబర్ 02,(శాసన సభ )** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు, మాసబ్ చెరువు అలుగు పారుతున్నది. మరొక వైపు తూము గేట్లు కూడా అధికారులు వదిలేశారు. దీనితో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఆపిల్ కాలనీ జలమయం అయ్యింది. గత 8 సంవత్సరాల క్రితం ఇంజాపూర్ లో ఆపిల్ కాలనీ పేరుతో కొందరు గ్రామపంచాయతీ లే అవుట్ వేశారు. ఈ యొక్క కాలనీ నుండి మాసబ్ చెరువు కాలువ ఉన్నదీ. 30 మీటర్లు ఉండాల్సిన కాలువపై కేవలం 20 ఫీట్ల మేర సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. దీనితో వర్షాలు వచ్చినా ప్రతిసారి, ఈ కాలనీ లోని ఇండ్లు నీటమునుగుతున్నాయి. అలుగు నుండి ప్రవహించాల్సిన నీరు ఈ కాలనీ లో సిసిరోడ్డు అడ్డు ఉండడం వల్ల, నీరు సాఫీగా వెళ్లే పరిస్థితి లేక ఆపిల్ కాలనీ, ఇందిరమ్మ ఇండ్లు నీట మునుగుతున్నాయి. లేఅవుట్ వేసిన యజమానులు చేసిన తప్పిదంవల్ల, ఇప్పుడు ఈ కాలనీల వాసులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. మరొక వైపు ఈ అలుగు కాలువ మీదే (జిహెచ్ఎంసి)ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణం చేపడుతుంది. ఇంజాపూర్ దిలావర్ ఖాన్ చెరువు లో నీరు లేనప్పుడు, రెవిన్యూ అధికారులు ఈ యొక్క స్థలాన్ని డబుల్ ఇండ్లకు కేటాయించారు. కానీ కొంత నిర్మాణం పూర్తి చేసాక, మాసాబ్ చెరువు దిలావర్ ఖాన్ చెరువు లోకి పూర్తి స్థాయి నీరు వచ్చాయి. ఇప్పుడు ఉన్న నిర్మాణం మొత్తం పూర్తిగా నీట మునిగే ఉంది. ఈ అలుగు కాలువ మీద నిర్మాణం చేయడం వల్ల, ఈ యొక్క నిర్మాణానికి ప్రమాదం ఏర్పడింది. ఈ విషయాన్ని ఆదివారం రోజున స్థానిక కాంగ్రెస్ నాయకుడు బొక్క వంశీధర్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో, సోమవారం ఉదయం ఇరిగేషన్ ఏఈ రజా, తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి అధికారులు ఆపిల్ కాలనీకి పర్యటించి. కాలనీ లోని అలుగు కాలువను పరిశీలించారు. ఈ యొక్క కాలువ నిర్మాణం చేపట్టడానికి, అంచనాలు సిద్ధం చేయమని ఇరిగేషన్ ఏఈ కి సూచించారు. ఇరిగేషన్ అధికారుల నుండి అంచనాలు వచ్చిన తథనంతరం, పూర్తి చర్యలు చేపడుతామని కాలనీ వాసులకు రెవిన్యూ, మునిసిపల్ అధికారులు తెలిపారు. అలాగే ఇంజాపూర్ నుండి తొర్రూర్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం చేపడితే, ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి ప్రమాదం ఉండదని ఇరిగేషన్ ఏఈ, అక్కడికి వచ్చిన అధికారులకు తెలియజేశారు. మరొక వైపు ఆపిల్ కాలనీ వాసులకు, మట్టి పోసి మరొక రోడ్డును అందుబాటులోకి తెచ్చేందుకు, చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులను పంపినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రకృతి వ్యతిరేకి భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి

**హైదరాబాద్,శాసన సభ :**

ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం వచ్చిందంటే ప్రకృతిని ప్రేమించి చెట్లను నాటడం అనేది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా ప్రభుత్వాలకు ఉన్న ఆనవాయితీ కనీసం దానిపై అవగాహన లేకుండా ఎనిమిది నెలలు ప్రభుత్వం ఏర్పడి గడిచినా కూడా ప్రకృతికి అద్దం పట్టేలాగా ఒక చిన్న మొక్కను కూడా నాటకుండా ముఖ్యమంత్రి చేస్తున్నారు దానికి నిదర్శనమే ప్రకృతిని విలయతాండవం . గడిచిన తెరాస ప్రభుత్వ హాయంలో గౌరవనీయులు కేసీఆర్ ప్రకృతిని గౌరవించి ప్రేమించి కోట్ల మొక్కలను నాటించారు. అధికారులతో ఆశా వర్కర్లతో స్వచ్ఛంద సేవా సంస్థలతో ఇలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి భవిష్యత్ తరాలు బాగుపడాలంటే చెట్లను నాటాలి .అనే విధంగా కేసీఆర్ ఒక ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వణ్య ప్రాణులను ప్రజలను పక్షులను జంతువులను కాపాడే విధంగా చెట్లను నాటించేవారు .దానివల్లనే ఈరోజు అడవుల శాతం వర్షాల శాతం భూసారం పెరిగి తెలంగాణ తెరాస అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఎంతో సస్యశ్యామలంగా ఉన్నది కాబట్టి అదే విధంగా ప్రజల గౌరవం ఉంచి ఓటేసి గద్దెనెక్కించిన రేవంత్ రెడ్డి కూడా ఇకనైనా ఈ వర్షాకాలంలో మొక్కలు నాటాలని ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేయాలి. అదేవిధంగా కోట్ల మొక్కలు నాటి సమస్త వన్యప్రాణులను కాపాడాలని బి సి సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ ప్రకృతిని ప్రేమిస్తే అదే విధంగా ప్రజలు కూడా సంతోషంగా ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా ఇబ్రహీంపట్నం కట్టపైన ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. ఈ సందర్భంగా మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేద ప్రజల కోసం ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు ఉచిత విద్యుత్, పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్ మెంట్, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన చేసినసేవలు ఎప్పటికీమరువలేనివి అన్నారు. ప్రతి వైయస్సార్ అభిమాని వైయస్సార్ ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మంచాల మండలం ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కొంకణి మురళి, మంచాల మండలం బీసీ సెల్ నాయకుడు బూర జంగయ్య గౌడ్, నాయకులు జోగు శ్రీకాంత్, ఎన్నుదుల మహేష్, బాణవాత్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరం

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**




**దేవరకొండ, సెప్టెంబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** డిండి మండలం బొగ్గులదోన గ్రామానికీ చెందిన తండు కృష్ణయ్య గౌడ్ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బొగ్గులదోన గ్రామంలో కృష్ణయ్య మృతదేహనికి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వర రావు, గిరమోని శ్రీనివాస్, గొడుగు వెంకటయ్య, బొడ్డుపల్లి జయంత్, గుర్రం సురేష్,ఎం డి రషీద్, వెంకటేష్, ఎం డి బాసీత్, షేక్ అన్వర్ తదితరులు ఉన్నారు.

## దేవరకొండ వృద్ధాశ్రమంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఘనంగా వేడుకలు నిర్వహించిన చందు నాయక్**




**దేవరకొండ, సెప్టెంబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గం లో జనసేన పార్టీ గుండెబోయిన నరేష్ యాదవ్ పెద్దముల ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా దేవరకొండ వృద్ధ ఆశ్రమంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమంలో అమ్మల దగ్గర కేక్ కట్ చేసి వాళ్ళ ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుంది. దేవరకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడలు నడుస్తూ జనసేన పార్టీ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల తీసుకెళ్తూ ప్రజల్లో ఉంటూ దేవరకొండ నియోజకవర్గం గిరిజన ప్రాంతం పవన్ కళ్యాణ్ గారి చల్లటి చూపులు దేవరకొండ నియోజకవర్గం వైపు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ మరియు మేకల అరవింద్ యాదవ్ తులసి రామ్ నాయక్ అఖిల్ నాయక్ బాబురావు రాము వినోద్ నాయక్ శంకర్ రామ్లాల్ నాయక్ తదితరులు జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెందిప్ప మరకత శివాలయం లో శ్రావణ ఆఖరి సోమవారం దర్శనానికి పోటెత్తిన భక్తులు.....

**శంకర్ పల్లి :** శంకర్పల్లి మండలం చెందిప్ప గ్రామంలో గల మరకత శివాలయానికి శ్రావణ ఆఖరి సోమవార సందర్భంగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా మరకత శివాలయ ఆలయ కార్యవర్గం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా సకల సౌకర్యాలు చేశారు. ఈ సందర్భంగా మహారాజ్ పేట్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మరియు, కోనాపూర్ కు చెందిన వడ్లనరసింహ చారి, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా శ్రావణ సోమవారం, అమావాస్య, వచ్చినందువలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా, రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు మరియు హైదరాబాదులో ఉన్నటువంటి ప్రజలు మరకత శివాలయానికి దర్శనం సందర్భంగా వచ్చారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మరకత శివాలయం లో కోరినట్టి మొక్కులు ఆ శివుడు తీరుస్తాడని నమ్మకంతోనే చెందిప్పలో దర్శనానికి వస్తున్నామని వారు తెలిపారు.

# అంతా జలమయం





**హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం**

కుండపోత వర్షాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, సమీపంలోని విజయవాడ నగరం రెండూ నీట మునిగాయి.కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలలో అనేక గ్రామాలు, పట్టణాలు వరద ప్రభావానికి లోనయ్యాయి. విజయవాడలో బుడమేరు పొంగడంతో సింగ్‌నగర్, వాంబేకాలనీ, రాజరాజేశ్వరిపేట సహా అనేక ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధమయ్యాయి.కృష్ణలంక, ఇబ్రహీంపట్నం, జూపూడి, ఫెర్రీ తదితర ప్రాంతాలూ నీట్లో ఉన్నాయి.పులిగడ్డ, చిరుకుల్లంక, యడ్లలంక తదితర గ్రామాలలోని ప్రజలను ఇప్పటికే పునరావాస శిబిరాలకు తరలించారుబాధితుల కోసం హెలికాప్టర్లలో ఆహార పదార్థాలను జారవిడుస్తున్నారు. కృష్ణానదిపై ఉన్న ప్రకాశం బ్యారేజ్‌కు పైనుంచి నీటి రాక భారీగా ఉండడంతో 70 గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులు తున్నారు.ఇప్పటివరకు 11,20, 101 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలినట్లు అధికారులు ప్రకటించారు.విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో ఇళ్లలో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం మచిలీపట్నం నుంచి సుమారు 100 బోట్లు, పడవలను తెప్పించారు. వీటిని రోడ్డు మార్గంలో లారీలు, వ్యాన్లపై తీసుకొచ్చారు.సహాయ సిబ్బంది ఈ పడవలు, బోట్లలో వెళ్లి బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చుతున్నారు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలోనూ ఎడతెగని వర్షాలు తీవ్ర నష్టం మిగిల్చాయి. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.ఖమ్మం నగరంలో కొన్ని ప్రాంతాలలో 10 అడుగుల మేర వరద నీరు చేరినట్లు స్థానికులు చెప్తున్నారు.దీనికి సంబంధించి పెద్దసంఖ్యలో వీడియోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.మున్నేరు పొంగడంతో ఖమ్మం నగరం మొత్తం నీటిలో చిక్కుకుంది. నల్గొండ జిల్లాలోనే పలు గ్రామాలు, కాలనీలు నీట్లో చిక్కుకున్నాయి.వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోనూ వరద నష్టం తీవ్రంగా ఉంది. పలు చోట్ల రైల్వే ట్రాక్‌ల కింద మట్టి కోతకు గురవడంతో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది.ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్‌కు వరదపోటెత్తడంతో, జలాశయం నుంచి నీరు రహదారులపైకి చేరింది. దీంతో రహదారులు కోతకు గురయ్యాయి. కూసుమంచి రహదారి కోతకు గురై పూర్తిగా దెబ్బతింది.

**రెండు రాష్ట్రాల సీఎంలతో మాట్లాడిన ప్రధాని**

భారీ వర్షాలు, వరదల కారణంగా అతలాకుతలమైన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు.కేంద్రం నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.తెలంగాణలో వర్షాలకు వాటిల్లిన నష్టం వివరాలను ప్రధాని అడిగి తెలుసుకున్నారని.. కేంద్ర ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సేవలు అందించే హెలికాప్టర్లను పంపిస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటనతో తెలిపారు.

## వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రెవెన్యూ పోలీస్ మున్సిపల్ నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు చర్యలు**

**అధికార యంత్రాంగం సైతం అప్రమత్తంగా ఉండాలి**

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని:** జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా అధికార యంత్రాంగం సైతం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణ శివారులోని గోదావరి నది, గౌతమేశ్వర స్వామి ఆలయ పరిసరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేస నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బొక్కల వాగు సైతం ఉధృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మమ్మల్ని కాపాడండి మహా ప్రభో

**విద్యుత్ శాఖ అధికారులకు కాసిపేట ప్రజల మొర**


**గ్రామ నడి ఒడ్డున కంచలేని ట్రాన్స్ఫార్మర్**

**గ్రామంలో పొంచి ఉన్న పెను ప్రమాదం**

**అధికారులు స్పందించకుంటే పెను ప్రమాదం తప్పదు**

**తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని కాసిపేట గ్రామపంచాయతీ కేంద్రమైన కాసిపేట గ్రామ నడి ఒడ్డున కంచలేని ట్రాన్స్ఫార్మర్ తో పెను ప్రమాదం పొంచి ఉండటం చేత మమ్మల్ని కాపాడండి మహాప్రభో అంటూ కాసిపేట గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఇదే సమస్యను విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నో మార్లు మొరపెట్టుకున్నప్పటికీ తమకేమీ పట్టనట్టు చోద్యం చూస్తున్నారని సదరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కంచలేని ట్రాన్స్ఫార్మర్ మూడు రోడ్ల కలయిక జంక్షన్ వద్ద ఉండడంతో ప్రమాదం జరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడు ట్రాన్స్ఫార్మర్ పెట్టడానికి కింద పిల్లర్లకు బదులు సిమెంట్ గాజులను పెట్టడంతో అవి సైతం నేడు కురుస్తున్న వర్షాలకు కృంగి కూలిపోయే దశకు చేరుకున్నాయి. విద్యుత్ ఉన్న సమయంలో సదరు ట్రాన్స్ఫార్మర్ కూలి పాదాచారులపై,వాహనాలపై పడితే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. దీంతో గ్రామస్తులే స్వచ్ఛందంగా కృంగిపోతున్న సిమెంట్ గాజులకు కర్రలను అడ్డుపెట్టి తాత్కాలిక నష్ట నివారణ చర్యలు తీసుకోవడం కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే అట్టి ట్రాన్స్ఫార్మర్ కు పటిష్టమైన పిల్లర్ ను నిర్మించి, చుట్టూరా కంచెను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు ఆయిలి ప్రసాద్, వోడ్నాల శ్రీనివాస్,జనగామ నర్సింగరావు, గొటికార్ కిషన్ జీ,మంథని సత్యం,అజీమ్ ఖాన్ లు మాట్లాడుతూ జనం గుండెల్లో చెరగని సంతకం మహానేత వైఎస్సార్ అని వైయస్సార్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, రైతులను ఆర్థికంగా ఆదుకోవ డానికి ఒకే దఫలో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించరాని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ మన మంథని అభివృద్ధికి తోడ్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు,జనం కష్టసుఖా లను తెలుసుకునేందుకు ప్రజాప్రస్థానం పాదయాత్రలో శ్రీధర్ బాబు వారి వెంట వారి ఆశయ సాధనలో సాగించి నప్పుడే రైతుల కష్టాలను చూసి చలించిపోయారన్నారు. వైఎస్ అన్నదాతల కన్నీళ్లు తుడవడానికి సాగునీటి కోసం జలయజ్ఞం ప్రారంభించారు.అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను అండగా నిలిచారని కొనియాడారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రచ్చబండ' కార్యక్రమం ద్వారా ప్రజల బాధలు తెలుసుకుని త్వరితగిన సమస్యలను పరిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరవేణ లింగయ్య యాదవ్, పర్శవేన మోహన్ యాదవ్, రామ్ రాజశేఖర్, దొర గొర్ల శ్రీనివాస్, కూర కోటేష్, జనగామ సడువలి, మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కూలిన ఇళ్ల స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామంలో వరద ప్రభావిత,బాధితు లను పరామర్శించి, గ్రామంలోని ప్రాంతాలను, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షే మ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించి, వారికి మనోధర్యమిచ్చారు. ఆమె వెంట మహబూబాబాద్ పార్లమెం టు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్,తదితరులు వున్నారు. మంత్రి మాట్లాడు తూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సా మాన్య ప్రజలు ఇబ్బందులు పడ కుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్ట రేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరు గుతుందని ఆమె తెలిపారు.

## వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు నష్టపరిహారం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం రూ. 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు.గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డినే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే అంతకన్నా మోసం మరొకటి ఉండదు, ముఖ్యమంత్రి గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.అదే విధంగా, వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన, డ్యామేజ్ అయిన వారికి రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు సాయం చేస్తామని చెప్పారు. ఆ హామీని కూడా నెరవేర్చండి. ప్రభుత్వం అసమర్థత, చేతగానితనం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం కారణంగానే ప్రాణనష్టం జరిగింది. ఇకనైనా ప్రజల ప్రాణాలు రక్షించేందుకు చర్యలు చేపట్టి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు భరోసా కల్పించండి అని కేటీఆర్ సూచించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి

**యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి**

**భారీ వర్షాలపై కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్**



**జగిత్యాల :** జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్ మరియు జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పలుచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్ మరియు ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎంపీ అర్వింద్ కోరారు.అలాగే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 26 గేట్లు తెరిచినందున మత్సకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని ఎంపీ కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు. వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్సకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని అర్వింద్ ధర్మపురి కోరారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి పల్లకి మహోత్సవం

**అడుగడుగున ఈరన్న నామస్మరణం మారుమ్రోగింది**

**గ్రామాల్లో పండుగ వాతావరణంసంబరాలు చేసుకున్నా ప్రజలు**



**కౌతాళం :** కర్నూలు జిల్లాలో కౌతాళం మండలం పరిధిలో ఉరుకుంద గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా పల్లకి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పల్లకి మహోత్సవం కు ఆలయ డిప్యూటి కమిషనర్ గురు ప్రసాద్. సూపర్డెంట్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ మల్లికార్జున స్వామి ముమ్మరంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఉదయం నరసింహ స్వామి వారికి ఆలయ అధికారులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో భక్తులు. అర్చకులు. తుంగభద్ర నది తీరంలో కాలినడకన బయలు దేరారు. ఉరుకుంద గ్రామం నుంచి చిరుతపల్లి ,మల్లన్న హట్టి కరణి తిప్పల దొడ్డి , కామన్ దొడ్డి, గ్రామాల మీదుగా కోస్గి మండలం కందుకూరు గ్రామం అతి సమీపంలో ఉన్న తుంగభద్ర నది తీరంలో పాదయాత్రకు వెళ్లారు. స్వామి వారిని తుంగభద్ర జలాలతో జలాభిషేకం నిర్వహించారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అధికారులు అర్చకులు నిర్వహించరు. భక్తులు తుంగభద్ర నది తీరంలో మొక్కులు తీర్చుకున్నారు. జలాభిషేకం అనంతరం మళ్లీ అదే గ్రామాల మీదుగా స్వామివారి పల్లకి మహోత్సవం అంగరంగ వైభవంగా అడుగడుగున ఈరన్న నామ స్మరణతో మార్మోగిపోయింది భక్తులు భారీగా తరలి వచ్చి గ్రామాల్లో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉరుకుంద గ్రామంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామివారిని డబ్బులు వాయిద్యాలతో మేళతాళాలతో ఉరుకుంద గ్రామం లో అడుగడుగున భక్తులు ప్రజలు భారీగా తరలి వచ్చి దర్శించారు. చిరుత పల్లి, మల్లన్న హట్టి, కరణి తిప్పల దొడ్డి ,కందుకూరు , గ్రామాలలో భారీ ప్రజలు భక్తులు తరలి వచ్చి స్వామివారి పల్లకి మహోత్సవం లో పాల్గొన్నారు. గ్రామాల్లో విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు మిఠాయి దుకాణాలు బొమ్మల దుకాణాలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ రిజ్వాన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# బిజినెస్

# వ్యక్తిగత రుణం తీసుకుంటున్నారా?

## జియో ఫ్రీ స్టోరేజ్ దెబ్బకు.. గూగుల్, యాపిల్ ధరలు తగ్గించేనా.?




జియో యూజర్లకు బంపర్ ఆఫర్ ప్రకటించారు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. దీపావళి నుంచి 100 జీబీ వరకూ క్లౌడ్ స్టోరేజీని వెల్‌కమ్ ఆఫర్ కింద ఉచితంగా అందించనుంది జియో. దీంతో గూగుల్, యాపిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యిం దని విశ్లేషకులు అంటున్నారు. జియో ఎంట్రీతో క్లౌడ్ స్టోరేజ్ విభాగంలో గూగుల్ వన్, యాపిల్ ఐక్లౌడ్ సేవల ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆండ్రాయిడ్, యాపిల్ యూజర్లు స్టోరేజ్ సమస్యను ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఆండ్రాయిడ్ యూజర్లలో అధిక మంది గూగుల్ ఉచితంగా అందిస్తున్న 15జీబీ డేటా పరిమితికి చేరువయ్యారు. దీంతో వారు అదనపు స్టోరేజీ కోసం గూగుల్ వన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం గూగుల్ వన్ 100జీబీ స్టోరేజీ ధర నెలకు రూ.130 ఉండగా.. ఐ క్లౌడ్ 50జీబీ స్టోరేజీ ధర రూ.75గా ఛార్జ్ వసూలు చేస్తోంది. ఏజీఎం సమావేశంలో కీలక నిర్ణయాలు ప్రకటించారు రిలయన్స్ చైర్మన్ ముకేష్ అంబానీ. జియో యూజర్లకు 100జీబీ ఫ్రీ క్లౌడ్ స్టోరేజీని ఉచితంగా ఇవ్వడంతో పాటు.. 'హలో జియో' పేరుతో సెటప్ బాక్స్ కోసం టీవీ ఓఎస్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇకపై జియో ఫైబర్ రిమోట్‌లో-చూ× బటన్‌తో కొత్త ఫీచర్ ఉంటుందన్నారు. రిలయన్స్ షేర్స్ ఉన్నవాళ్లకు 1:1 పద్ధతిలో బోనస్ షేర్లు ఇస్తామని అంబానీ ధృవీకరించారు. ఈ సమావేశంలోనే వారసులకు కంపెనీల బాధ్యతలు అప్పగించారు ముకేష్ అంబానీ. ఇషాకు రిటైల్, ఆకాశ్‌కి జియో, అనంత్‌కి న్యూ ఎనర్జీ బిజినెస్‌లు అప్పగిస్తున్నట్లు స్పష్టం చేశారు. అటు రిలయన్స్ గ్రూప్‌నకు చైర్మన్‌గా మరో ఐదేళ్ల పాటు ముకేష్ అంబానీ కొనసాగనున్నారు.

## ముందంజలో తెలంగాణ, వెనకబడిన ఏపీ

కేంద్ర ఆర్థిక శాఖ ఆగస్టు నెలకు సంబంధించి జీఎస్టీ వసూళ్ల గణాంకాలను ఆదివారం విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రాల వారీగా ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. అయితే జీఎస్టీ వసూళ్లలో గతంతో పోలిస్తే తెలంగాణ కాస్త ముందంజలో ఉండగా.. ఏపీ వెనకబడింది. ఆగస్టులో ఏపీ జీఎస్టీ వసూళ్లు 5 శాతం తగ్గినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. గత ఏడాది ఇదే నెలలో రూ.3,479 కోట్లు వసూలయ్యాయి. అయితే ఈ ఏడాది రూ.3,298 కోట్లకు తగ్గినట్లు తెలిపింది. మరోవైపు తెలంగాణలో 4 శాతం వృద్ధి నమోదైనట్లు వెల్లడించింది. గత ఏడాది ఆగస్టులో రూ.4,393 కోట్లు వసూలుకాగా, ఈసారి ఆ మొత్తం రూ.4,569 కోట్లకు పెరిగినట్లు ప్రకటించింది. గుజరాత్ 6 శాతం వార్షిక వృద్ధితో10,344 కోట్లు, తమిళనాడు 7 శాతం వృద్ధితో రూ.10,181 కోట్లు, తెలంగాణ 4 శాతం వృద్ధితో రూ.4,569, ఏపీ 5 శాతం క్షీణించి రూ.3,298 కోట్లు కలెక్ట్ చేశాయి. హర్యానా12 శాతం వృద్ధితో రూ.8,623 కోట్లు, ఉత్తరప్రదేశ్ 11 శాతం వృద్ధితో రూ.8,269 కోట్లు, మధ్యప్రదేశ్12 శాతం వృద్ధితో రూ.3,438 కోట్లు, కర్ణాటకలో 11 వృద్ధితో రూ.12,344 కోట్లు, మహారాష్ట్ర 13 శాతం వృద్ధితో రూ.26,367 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. కేంద్ర ఆర్థిక శాఖ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఆగస్టు నెల జీఎస్టీ వసూళ్లు రూ.1,74,962 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో వసూలైన రూ.1,59,069 కోట్లతో పోలిస్తే ఇది 10 శాతం ఎక్కువ. అయితే ఈ ఏడాది జూలైతో పోలిస్తే మాత్రం ఇది తక్కువే. ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు రూ.1,82,075 కోట్లుగా ఉన్నాయి.




లైఫ్‌లో అనేక సందర్భాల్లో అకస్మాత్తుగా డబ్బుల అవసరం తలెత్తొచ్చు. అలాంటప్పుడు వ్యక్తిగత రుణం తీసుకోక తప్పదు. అయితే, ఇలాంటి లోన్లు తీసుకునే ముందు పలు అంశాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లోన్ తీసుకునే తొందరలో నిబంధనలు పూర్తిగా చదవకుండా అగ్రిమెంట్‌పై సంతకాలు పెట్టొద్దని హెచ్చరిస్తున్నారు. మరి నిపుణుల ప్రకారం, పర్సనల్ లోన్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటంటే.. ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఆన్‌లైన్ రుణ సంస్థలు, యాప్‌లు ఇలా పలుమార్గాల్లో వ్యక్తిగత రుణం పొందొచ్చు. అయితే, లోన్ తీసుకునేముందు సంస్థ చరిత్ర, ఫీజులు, రుణం చెల్లింపునకున్న మార్గాలు తదితరాలపై దృష్టి పెట్టాలి. సంస్థకు చెందిన ఇతర కస్టమర్ల అభిప్రాయం తీసున్నాకే ముందడుగు వేయాలి. అత్యవసరాల్లో త్వరిత గతిన లోన్ పొందడం ముఖ్యం కాబట్టి, కనీసం 24 గంటల్లో లోన్ ఇచ్చే సంస్థలు ఏవో తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలి.ఎంత మొత్తం లోన్ కావాలనేదానిపై పూర్తి స్పష్టత ఉండాలి. ఇది ఈఎమ్‌ఐలను నిర్ణయిస్తుంది. ఇక వడ్డీ రేట్లు ఎంత తక్కువగా ఉంటే ఈఎమ్‌ఐల భారం అంత తక్కువగా ఉంటుంది. స్థిర వడ్డీ రేటు, ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఎంచుకుంటారా అన్న దానిబట్టి కూడా చెల్లింపుల భారం ఆధారపడి ఉంటుంది. అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. లోన్ దరఖాస్తు ప్రక్రియ ఎంత సరళతరంగా ఉంటే అంత మంచిది. దీంతో లోన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుంది. ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటే వినియోగదారులకు మరింత ఉపయుక్తం. అనేక రుణ సంస్థలు లోన్ మొత్తాన్ని బట్టి చెల్లింపునకు గరిష్ఠంగా 5 సంవత్సరాలకు వరకూ సమయం ఇస్తాయి. మరికొన్ని ఇంతకంటే ఎక్కువ వ్యవధికి కూడా లోన్ మంజూరు చేస్తాయి. అయితే, లోన్ చెల్లింపు వ్యవధిని బట్టి ఈఎమ్‌ఐల భారం ఉంటుంది. అంతేకాకుండా, ముందస్తు లోన్ చెల్లింపునకున్న అవకాశాలు, ఇందుకు చెల్లించాల్సిన చార్జీలు, మొత్తాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ప్రాసెసింగ్ ఫీజులు, లేటు ఫీజులు, ముందస్తు చెల్లింపులు ఇవన్నీ చివరకు తడిసి మోపెడవుతాయి. వినియోగదారులపై భారం పెంచుతాయి.

## ప్రభుత్వ ఖజానాకు భారీగా జీఎస్టీ సొమ్ము





భారతదేశ వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా వచ్చి చేరాయి. ఆగస్టు నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగింది. ఈ కాలంలో ప్రభుత్వం రూ.1.75 లక్షల కోట్లు సమీకరించింది.గతేడాది ఇదే కాలంలో ప్రభుత్వ జీఎస్టీ వసూళ్లు రూ.1.59 లక్షల కోట్లు. అయితే గత నెలతో పోలిస్తే వసూళ్లు తగ్గుముఖం పట్టాయి. జూలై 2024లో జీఎస్టీ రూపంలో ప్రభుత్వ ఖజానాకు రూ.1.82 లక్షల కోట్లు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ గణాంకాలను ఈరోజు సెప్టెంబర్ 1న విడుదల చేసింది. ఏడాది తొలి ఐదు నెలల్లో జీఎస్టీ వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.14 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆదాయం 9.2 శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరుకోగా, గతేడాది గణాంకాలతో పోలిస్తే ఈ నెలలో దిగుమతుల ఆదాయం 12.1 శాతం పెరిగి రూ.49,976 కోట్లకు చేరుకుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఆగస్టు నెలలో రూ.24,460 కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేసినట్లు, ఇది వార్షిక ప్రాతిపదికన 38 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత నికర దేశీయ ఆదాయం కేవలం 4.9 శాతం పెరిగి రూ. 1.11 లక్షల కోట్లకు చేరుకోగా, ఐజీఎస్‌టీ ఆదాయం 11.2 శాతం పెరిగింది. రీఫండ్ సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ. 1.5 లక్షల కోట్లుగా ఉంది. గత నెలలో ఇది 6.5 శాతం పెరిగింది. గత నెలలో నికర దేశీయ ఆదాయం 14.4 శాతం పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం రీఫండ్ మొత్తం రూ. 24,460 కోట్లుగా ఉంది. ఇందులో 58 శాతం దేశీయ వాపసులైతే, అంతకుముందు ఎగుమతిదారుల రీఫండ్‌లు ఉన్నాయి. ఆగస్టు వరకు నికర జీఎస్టీ ఆదాయం రూ. 8.07 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది కంటే 10.2 శాతం ఎక్కువ. సెప్టెంబర్ 9న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, అందులో జీవిత బీమాపై జీఎస్టీకి సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం 18 శాతం జీఎస్టిని ఆకర్షిస్తున్న టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్‌ను మినహాయించాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పెట్టుబడి ఆధారిత బీమా ప్లాన్‌లపై జీఎస్టి అలాగే ఉంటుంది.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ తేదీ లీక్


మీరు చౌక వస్తువులను కొనుగోలు చేయడానికి గొప్ప ఆన్‌లైన్ విక్రయం కోసం ఎదురు చూస్తున్నారా? ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ త్వరలో 'బిగ్ బిలియన్ డే సేల్ 2024'ని ప్రారంభించనుంది. ఇక్కడ మీరు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచ్‌లతో సహా వివిధ ఉత్పత్తులపై భారీ తగ్గింపులను పొందుతారు. ఈ ఏడాది అతిపెద్ద ఆన్‌లైన్ విక్రయాల్లో ఒకటైన 'బిగ్ బిలియన్ డేస్ సేల్' తేదీ తాజాగా లీక్ అయింది. మీరు ఈ సేల్ ఎప్పుడు ప్రారంభం కానుందో తెలుసుకుందాం. గత సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ అక్టోబర్‌లో ప్రారంభమైంది. ఈసారి ఈ సేల్ సెప్టెంబర్‌లో మాత్రమే ప్రారంభమవుతుంది. దీని తేదీకి సంబంధించి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2024 టీజర్ కూడా కనిపించింది. ప్రస్తుతం ఈ టీజర్ ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సేల్ ఎప్పటి నుంచి మొదలవుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. సోషల్ మీడియా వేదికగా టెక్ టిప్‌స్టర్ ముకుల్ శర్మ ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యుల కోసం ఈ సేల్ సెప్టెంబర్ 29 నుండి ప్రారంభమవుతుంది. దీనికి సంబంధించి టీజర్‌ను కూడా శర్మ పోస్ట్‌లో షేర్ చేశారు. ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసినప్పుడు ఫ్లిప్‌కార్ట్ అధికారిక వెబ్‌సైట్ సెర్చ్ కూడా బిగ్ బిలియన్ డేస్ సేల్ ప్రారంభ తేదీని చూపుతోంది.

# రోహిత్ శర్మ బద్ధకస్తుడు కాదు



రోహిత్ శర్మ ఫీల్డ్ లో ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉంటాడు. ఒత్తిడి ఎదురవుతున్నప్పుడు దానిని అధిగమించేలా నిర్ణయాలు తీసుకుంటాడు. అవలీలగా సిక్స్ లు కొడుతుంటాడు.. ఇలాంటి అభిప్రాయాలను ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ నుంచి మొదలు పెడితే చాలామంది మాజీ కెప్టెన్లు వ్యక్తం చేశారు. అయితే ఇటీవల రోహిత్ శర్మకు మతిమరుపు ఎక్కువైందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.. వస్తువులను, చెప్పాలనుకున్న విషయాలను మర్చిపోతుంటాడనే వాదనలు ఇటీవల వినిపించడం పెరిగిపోయింది. ఈ క్రమంలో భారత అంపైర్ అనిల్ చౌధరి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాడు. రోహిత్ కు లేజీ అనే పదం సరైనది కాదని అనిల్ చౌధరి వ్యాఖ్యానించాడు. ఆ పదం అసలు రోహిత్ శర్మకు సరిపడదని పేర్కొన్నాడు. 50 కి పైగా అంతర్జాతీయ మ్యాచులకు అంపైర్ గా వ్యవహరించిన నేపథ్యం అనిల్ చౌధరికి ఉంది. రోహిత్ శర్మ టీమ్ ఇండియాకు సారథ్యం వహించిన మ్యాచ్ లకు కూడా అనిల్ చౌధరి అంపైర్ గా వ్యవహరించాడు. మైదానంలో రోహిత్ శర్మ ఆడుతున్న తీరును దగ్గరుండి పరిశీలించాడు. అతడి నాయకత్వ పటిమను ఎప్పటికప్పుడు అంచనా వేశాడు.. అందులో భాగంగానే సోషల్ మీడియాలో రోహిత్ శర్మ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మకు ప్రస్తుతం 37 సంవత్సరాలు. సాధారణ వ్యక్తి లాగా అందరికీ అతడు కనిపిస్తాడు. అతడికి అధిక క్రికెట్ ఐక్యూ ఉంటుంది. ఇలాంటి ఘనత సొంతం చేసుకున్న ఆటగాళ్లలో అతడు ముందు వరుసలో ఉంటాడు. జట్టును ఎలా ముందుకు నడిపించాలి? జట్టుకు అవసరమైనప్పుడల్లా ఎలా ఆడాలి? కష్ట సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఆటగాళ్లతో ఎలా సమన్వయం చేసుకోవాలనేది రోహిత్ కు పూర్తిగా తెలుసు. అతడు అంపైరింగ్ కూడా అత్యంత సులువుగా నిర్వహించగలడు. అవుట్, నాట్ అవుట్ విషయంలో ఒక స్పష్టతతో ఉంటాడు. మిగతా ఆటగాళ్లలాగా గందరగోళానికి గురికాడు. ఒక్కోసారి బౌలర్ల మైండ్ సెట్ పూర్తిగా అర్థం చేసుకుంటాడు.

# గంభీర్ ఆలోచన ధోరణి మారదు..




తొలి టోర్నీ కొంచెం తీపి, కొంచెం చేదు ఫలితాలను ఇవ్వడంతో గౌతమ్ గంభీర్ వ్యవహార శైలి మారుతుందని చాలామంది భావించారు. కొన్ని కొన్ని మీడియా సంస్థలు అదేవిధంగా వార్తలను ప్రసారం చేశాయి.. ఇక క్రీడా విశ్లేషకుల వ్యాఖ్యల గురించైతే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గౌతమ్ గంభీర్ వ్యవహార శైలి పైన ఒకప్పటి స్టార్ ఫీల్డర్ జాంటీ రోడ్స్ నోరు విప్పాడు.." మైదానంలో ఆడే తీరు పట్ల గౌతమ్ గంభీర్ ఒక స్పష్టమైన వైఖరితో ఉంటాడు. ముఖ్యంగా ఆటగాళ్ల విషయంలో అత్యంత కఠినంగా ఉంటాడు. చివరి వరకు పోరాడాలనేది అతడి నైజం. అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ప్రతి ఆటగాడిలో పోరాట స్ఫూర్తిని నూరిపోస్తూ ఉంటాడు.. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఊరుకోడు. ప్రతి ఆటగాడు నూటికి నూరు శాతం అద్భుతమైన ప్రదర్శన చేయాల్సిందేనని చెబుతుంటాడు. అదే దిశగా వారికి శిక్షణ ఇస్తూ ఉంటాడని" జాంటీ రోడ్స్ పేర్కొన్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో జాంటీ రోడ్స్, గౌతమ్ గంభీర్ లక్నో జట్టుకు సేవలందించారు..రోడ్స్ ఫీల్డింగ్ కోచ్ గా పనిచేశాడు. గౌతమ్ గంభీర్ మెంటార్ గా వ్యవహరించాడు.. గత ఐపిఎల్ సీజన్లో కోల్ కతా జట్టుకు మెంటార్ గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్.. ఆ జట్టును విజేతగా నిలిపాడు. 10 సంవత్సరాల తర్వాత కోల్ కతా జట్టుకు ట్రోఫీ అందించాడు.. ఆ విజయం తర్వాత గౌతమ్ గంభీర్ పేరు మార్మోగిపోయింది. అదే సమయంలో టీమిండియా టి20 వరల్డ్ కప్ కోసం అమెరికా %-% వెస్టిండీస్ వెళ్ళిపోయింది. రాహుల్ ద్రావిడ్ శిక్షణలో టి20 వరల్డ్ కప్ గెలుచుకుంది. రాహుల్ ద్రావిడ్ పదవి కాలం ముగియడంతో.. ఆస్థానాన్ని గౌతమ్ గంభీర్ తో బీసీసీఐ భర్తీ చేసింది. కోచ్ గా శ్రీలంక టోర్నీ ద్వారా మొదలుపెట్టిన గౌతమ్ గంభీర్..కట్టా, మీఠా ఫలితాన్ని అందుకున్నాడు. ఈ క్రమంలో గౌతమ్ గంభీర్ పై విమర్శలు వినిపించినప్పటికీ.. జాంటీ రోడ్స్ లాంటివాళ్ళు స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు.." గౌతమ్ క్రికెట్ పై అమితమైన ఆసక్తిని కలిగి ఉంటాడు. అతడికి క్రికెట్ తప్ప మరో వ్యాపకం తెలియదు. ప్రతి ఆటగాడు నుంచి అద్భుతమైన ప్రదర్శనను అతడు ఆశిస్తాడు. ప్లేయర్లపై వెంట్రుక వాసి కూడా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాడు. దూకుడు వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటాడు. ప్రతి సందర్భంలో తన జట్టు గెలవాలని బలంగా కోరుకుంటాడు.

# స్పోర్ట్స్

## సచిన్ రికార్డుకు గురిపెట్టిన జో రూట్..




శ్రీలంకతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో జో రూట్ అనితర సాధ్యమైన ఆట తీరు ప్రదర్శిస్తున్నాడు. తన కెరియర్ లోనే అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. టెస్టులలో టి 20 తరహా బ్యాటింగ్ చేస్తూ అనేక రికార్డులను తన పాదాక్రాంతం చేసుకుంటున్నాడు. దిగ్గజ ఆటగాళ్ల ఘనతలకు గురిపెట్టి సరికొత్త ధ్రువతారగా అవతరిస్తున్నాడు. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్ లలో సెంచరీలు చేసి.. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కుక్ (33) రికార్డును బద్దలు కొట్టాడు. 34 సెంచరీ ద్వారా ఏకంగా పదో స్థానానికి చేరుకున్నాడు. ఇంకో సెంచరీ చేస్తే ఏకంగా ఆరవ ర్యాంకు సొంతం చేసుకుంటాడు. అదే సమయంలో అత్యధిక సెంచరీలు, పరుగులు చేసిన సచిన్ రికార్డును అధిగమించే దిశగా సాగుతాడు. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రూట్ ప్రస్తుతం ఏడవ స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో సచిన్ టెండుల్కర్ ఘనతలను బద్దలు కొడతారా? అనే ప్రశ్నకు రూట్ తనదైన చరిలో సమాధానం చెప్పాడు." నేను రికార్డులు కొల్లగొట్టేందుకు రాలేదు. నాదైనా ఆటతీరు ప్రదర్శించేందుకు మాత్రమే వచ్చాను. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు నా వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్నాను.. జట్టుకు అవసరమైన పరుగులు చేస్తున్నాను. ఏ బ్యాటరైనా స్కోర్ బోర్డుపై తనదైన మార్క్ ప్రదర్శిస్తే బౌలర్లకు ఇబ్బంది ఉండదు. నేను వరుస సెంచరీలు చేశాను కాబట్టి సంతోషంగా ఉన్నాను.. ఈ సమయంలో నాకు ఎదురవుతున్న ప్రశ్నలు ఆమోదయోగ్యమైనవే. కాకపోతే వాటిని రికార్డులకు ముడిపెట్టి అడగడం ఇబ్బందిగా ఉంది. ప్రస్తుతం నా ఆట తీరు వల్ల జట్టు గెలుస్తుందని చెబుతుంటే ఒక రకమైన ఇబ్బందిగా ఉంది. ఎవరి ఆట వారు ఆడితేనే జట్టు గెలుస్తుంది.. ప్రస్తుతం మెరుగైన ఫామ్ కొనసాగిస్తున్నానని భావన నాలో ఉంది. దానిని అలాగే సాగించాలని కోరిక నాలో ఉందని" రూట్ వ్యాఖ్యానించాడు.. ఇక ప్రస్తుత క్రికెట్లో టెస్ట్ విభాగంలో హైయెస్ట్ సెంచరీలు చేసిన ఘనత సచిన్ టెండూల్కర్ (51) పేరు మీద ఉంది. అతడి రికార్డు బద్దలు కొట్టాలంటే రూట్ ఇంకా 18 సెంచరీలు చేయాలి. ఇక అత్యధిక పరుగుల విషయంలోనూ సచిన్ (15,921) మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. రూట్ ప్రస్తుతం 12,377 పరుగుల వద్ద ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ రికార్డును అతడు అధిగమించాలంటే 3,544 రన్స్ చేయాలి. రూట్ 2021 నుంచి ఇప్పటివరకు 48 టెస్టులు ఆడాడు. ఇందులో 4,544 రన్స్ చేశాడు. ఒకవేళ అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే సచిన్ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద విషయం కాకపోవచ్చు. ఇక రూట్ ప్రస్తుతం 33 సంవత్సరాల వద్ద ఉన్నాడు. ఎంత లేదన్నా ఇంకో నాలుగేళ్ల పాటు అతడు టెస్ట్ క్రికెట్ ఆడే అవకాశం ఉంది.

# రెండు నెలలు ఏడుస్తూనే ఉన్నా



'తంగలాన్' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు కోలీవుడ్ నటుడు విక్రమ్. సక్సెస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా ఆయన వరుస కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ ఆరంభంలో ఒక్కసారైనా మణిరత్నం దర్శకత్వంలో వర్క్ చేయాలని కలలు కన్నానని అన్నారు. ఆ ప్రాజెక్ట్ తర్వాత సినిమాలకు దూరమైనా బాధ ఉండదనుకున్నా. "దర్శకుడు మణిరత్నం అంటే నాకెంతో ఇష్టం. ఆయన ఫిల్మ్ మేకింగ్ స్టైల్‌ను ఎంతగానో ఇష్టపడతా. కెరీర్ ఆరంభంలో ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కలలు కనేవాడిని. ఆ సినిమా తర్వాత కావాలంటే రిటైర్మెంట్ ఇవ్వడానికీ నేను సిద్ధమే. ఈ క్రమంలోనే 'బొంబాయి' సినిమా ఆఫర్ వచ్చింది. హీరోగా నన్ను ఎంచుకున్నారు. ఫైనల్ ఆడిషన్‌లో చేసిన చిన్నతప్పు వల్ల ఆ సినిమా నా చేయి జారిపోయింది. సడెన్‌గా ఆయన నన్ను ఆడిషన్‌కు పిలిచారు. వీడియో కెమెరా కాకుండా స్టిల్ కెమెరా తీసుకువచ్చి.. సీన్ వివరించి యాక్ట్ చేయమన్నారు. మామూలు కెమెరా తీసుకువచ్చి యాక్ట్ చేయమంటారేంటి? ఎందుకు యాక్ట్ చేయాలి? అనిపించింది. అంతేకాకుండా స్టిల్ కెమెరా కావడంతో ఒకవేళ నేను కదిలితే పిక్చర్ బ్లర్‌గా వస్తుందనుకున్నా. అలాగే ఉండిపోయా. అలా అది నా చేజారిపోయింది. దాదాపు రెండు నెలలు నేను బాధపడ్డా. ప్రతిరోజూ ఉదయం నిద్ర లేవడం ఏడుస్తూ కూర్చోవడం ఇదే పని. ఆ తర్వాత అది పాన్ ఇండియా కల్ట్‌మూవీ అయ్యింది" అని విక్రమ్ చెప్పారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా దర్శకుడు పా.రంజిత్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.



# కంగువపై సూర్య ఆసక్తికర కామెంట్స్!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన 'కంగువ' చిత్రం విడుదల కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్టోబర్ 10న విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు కారణాల వల్ల వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు ఆ వార్తలే నిజమయ్యేలా ఉన్నాయి. కార్తీ నటించిన 'మెయ్యజగన్' ఆడియో లాంచ్ ఈవెంట్‌లో కంగువా రిలీజ్‌పై సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రజనీకాంత్ తనకు సీనియర్ అని, వేట్టైయాన్‌కు రిలీజ్‌కు దారి ఇవ్వాలి అని సూర్య అన్నారు. శనివారం జరిగిన మెయ్యజగన్ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో సూర్య మాట్లాడుతూ%ా% 'తమిళ చిత్ర పరిశ్రమ నుంచి ఒక ప్రత్యేకమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించేందుకు దాదాపు రెండున్నరేళ్ల పాటు సుమారు 1000 మందికి పైగా శ్రమించాం. దర్శకుడు శివతో పాటు ప్రతి ఒక్కరూ క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని కంగువ కోసం పని చేశారు. కష్టపడి పనిచేస్తే.. ఫలితం తప్పకుండా వస్తుందని నేను నమ్ముతా. కంగువ ఎప్పుడు విడుదలైనా మీరు తప్పకుండా అభిమానం, ప్రేమ చూపిస్తారనే నమ్మకం ఉంది. అక్టోబర్ 10న సూపర్ స్టార్ రజనీకాంత్ వేట్టైయాన్ వస్తోంది. ఆ సినిమా రిలీజ్‌కు దారి ఇవ్వాలి. రజనీ సర్ నాకు సీనియర్. 50 ఏళ్లుగా తమిళ సినిమాకు ఆయనే ఐడెంటిటీ. ఆయన సినిమా ముందు వస్తే బాగుంటుందని నా అభిప్రాయం' అని అన్నారు. కంగువా ఒక చిన్న బేబీ లాంటిదని, త్వరలోనే ఆ బేబీ పుట్టినరోజు ఉంది అని సూర్య పేర్కొన్నారు. సూర్య వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కంగువా వాయిదా నిజమేనని నెటిజెన్స్ అంటున్నారు. స్టార్ డైరెక్టర్ శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో సూర్య మూడు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని సమాచారం. దిశా పటానీ కథానాయిక కాగా.. బాబీ దేవోల్ కీలకపాత్ర పోషిస్తున్నారు. పది భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకొస్తుందని సినీవర్గాలు తెలిపాయి.



# రామ్‌చరణ్ కొత్త ప్రయాణం

రామ్‌చరణ్ సరికొత్త అవతారంలోకి మారారు. అక్టోబర్ నుంచి ఆయన బుచ్చిబాబు సాన సినిమా షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. ఆ సినిమాకోసం గత రెండు నెలలుగా జిమ్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నారు రామ్‌చరణ్. శంకర్ 'గేమ్‌చేంజర్' సినిమాకు సంబంధించిన షూటింగ్ వర్క్‌ని ఇప్పటికే ఆయన పూర్తి చేసుకున్నారు. ఆ సినిమా డబ్బింగ్ మాత్రమే బ్యాలన్స్ ఉంది. దానికి ఈ నెలలోనే ఓ పది రోజులు కేటాయించనున్నారు. వచ్చే నెల నుంచి బుచ్చిబాబు సినిమా షూటింగ్‌లో జాయిన్ అవుతారు. ఈ సినిమాలో రామ్‌చరణ్ లుక్‌ని డిఫరెంట్‌గా ప్లాన్ చేశారట బుచ్చిబాబు. అందుకే.. మామూలుగా కంటే ఓ గంట ఎక్కువగానే జిమ్‌లో కష్టపడుతున్నారట చరణ్. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఇది ఇప్పటి జనరేషన్ కథ కాదని, బుచ్చిబాబు ఓ 30ఏళ్లు వెనక్కెళ్లి రాసుకున్న వైవిధ్యమైన కథ అని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఏ క్రీడా నేపథ్యంలో ఈ కథ సాగుతుందో మాత్రం చిత్రబృందం చెప్పడంలేదు. అది తెరపైనే చూడాలి. జాన్వీ కపూర్ ఇందులో కథానాయికగా నటించనున్న విషయం తెలిసిందే. నవంబర్ నుంచి జాన్వీ ఈ షూటింగ్‌లో పాల్గొంటుందని సమాచారం.



# బిల్లా రంగా బాషాగా కిచ్చా సుదీప్..

కన్నడ సూపర్ స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్, దర్శకుడు అనూప్ భండారితో మరోసారి చేతులు కలిపారు, గతంలో వీరి కాంబోలో వచ్చిన 'విక్రాంత్ రోనా' సూపర్ హిట్ సాధించింది. ఇప్పుడు వీరిరువురు కలిసి బిల్లా రంగా బాషాగా రాబోతున్నారు. హనుమాన్ వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా 2209 ా.ఇలో జరిగే కథను పరిచయం చేసే కాన్సెప్ట్ వీడియోతో పాటు 'బిల్లా రంగ బాషా' యొక్క 'అఫీషియల్ లోగో'ని మేకర్స్ రిలీజ్ చేసారు. కాన్సెప్ట్ వీడిలో క్రీ.శ. 2209లో జరిగిన భవిష్యత్తు గురించిన ఒక సంగ్రహావలోకనం, ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, ఈఫిల్ టవర్ మరియు తాజ్ మహల్ అన్నీ ధ్వంసమయ్యాయి మరియు ఒక వ్యక్తి అన్నింటినీ జయించినట్లు కనిపిస్తోంది. దీనికి మూడు వేర్వేరు ప్రాంతాలు మరియు జాతులు, వాతావరణాన్ని చూపించాడు దర్శకుడు. కథలోని థీమ్ ఆడియెన్స్ కు అర్థం అయ్యాలా రూపొందించాడు దర్శకుడు అనూప్ భండారి. ఈ సందర్భంగా నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 'కిచ్చా సుదీప్‌తో అనూప్ భండారి జోడీ కడుతున్నారని మొదట విన్నప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాం. విక్రాంత్ రోనా తెలుగులో విజయవంతమైంది. బిల్లా రంగ బాష కథ విన్నప్పుడు, ఇది మేమే నిర్మించాలి అనే నమ్మకం కలిగింది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918